


Postal License No. VSP / 96/ 2021 - 23

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 4 విశాఖపట్నం, 4 అక్టోబరు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విజయవాడ, విశాఖ సహా కేంద్రాల్లో 5జీ సేవలు అందించాలి



ఏపీలోని విశాఖపట్నం సహా పలు నగరాల్లో 5జి సేవలను ప్రారంభించాలని కేంద్రానికి బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు సోమవారం లేఖ రాశారు. విశాఖపట్నంలో 5జి సేవల వ్యూహాత్మక, ఆర్థిక ప్రాముఖ్యతను లేఖలో కేంద్రమంత్రికి ఆయన వివరించారు.

రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ఇవాళ రాసిన లేఖలో దేశంలోని 13 నగరాల్లో 5జి సేవలను ప్రారంభించడం ద్వారా కొత్త డిజిటల్ యుగానికి నాంది పలికినందుకు ప్రధాని నరేంద్రమోదీకి అభినందనలు తెలిపారు. అల్ట్రా-హై-స్పీడ్ ఇంటర్నెట్ 5జి టెక్నాలజీ డిజిటల్, ఆర్థిక విప్లవానికి నాంది పలుకుతుందని పేర్కొన్న జీవీఎల్.. తదుపరి దశలోని నగరాల్లో ముఖ్యమైన విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, తిరుపతి వంటి నగరాలలో 5%+% సేవలను ప్రారంభించేందుకు ప్రాముఖ్యతనివ్వాలని కేంద్ర మంత్రిని కోరారు.

కేంద్రమంత్రికి రాసిన లేఖలో ముఖ్యంగా విశాఖపట్నం నగరానికి 5జి సేవలను తీసుకురావాల్సిన అవసరాన్ని ఎంపీ జీవీఎల్ గుర్తుచేశారు. విశాఖపట్నం చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని, ఏపీకి నిజమైన ఆర్థిక వృద్ధిని ఇచ్చే ఇంజిన్ వంటిదని ఎంపీ తెలిపారు. విశాఖపట్నం తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయానికి స్థావరంగా ఉందని, విశాఖపట్నం పోర్ట్, హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, హిందుస్తాన్ పెట్రోలియం, సమీర్ మొదలైన ఇతర వ్యూహాత్మక సంస్థలతో పాటు ప్రధాన భారతీయ కోస్ట్ గార్డ్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉందని తెలిపారు. కాబట్టి విశాఖపట్నం జాతీయ భద్రతా దృష్ట్యా అత్యంత వ్యూహాత్మక, ముఖ్యమైన ప్రాంతమని జీవీఎల్ తెలిపారు. ఆర్థిక, వ్యూహాత్మక, భద్రతా కారణాల దృష్ట్యా 5జి సేవలను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు విశాఖపట్నానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని రాజ్యసభ ఎంపీ జీవీఎల్ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను అభ్యర్థించారు.

## అందరికీ అందుబాటులో ఉచిత వైద్యం

### జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజిని



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని జిల్లా ఇంచార్జి , రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖామంత్రి విడదల రజిని పేర్కొన్నారు. జీవియంసి పరిధిలో తూర్పు నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలను విశాఖ నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లి ఖార్జున, జీవియంసి కమీషనర్ రాజాబాబులతో కలిసి ఆమె ప్రారంభించారు. ముందుగా జీవియంసి 11వ వార్డు బాలాజీ నగర్ నందు 98 లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని, 13వ వార్డులో శ్రీ కృష్ణాపురం నందు 102.00 లక్షలు, తోటగరువు నందు 104.50 లక్షల ఎన్.యుహెచ్.యమ్ నిధులతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీవియంసి పరిధిలో నూతనంగా 42 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు కాగా, ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన భవనాల్లో యుపిహెచ్ సీలను ప్రారంభించి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఉచిత వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు.

**హుద్-హుద్ ఇండ్లను ప్రారంభించిన మంత్రి విడదల రజిని :**

వైఎస్సార్ స్పెషల్ హౌసింగ్ స్కీమ్ క్రింద హుద్-హుద్ తుఫాన్

(మిగతా 2లో)

## నేటి నుండి జమ్మూకశ్మీర్‌లో అమిత్‌షా పర్యటన

**ఢిల్లీ:** కేంద్ర హెూంమంత్రి, భాజపా సీనియర్ నేత అమిత్‌షా మూడురోజుల జమ్మూ కశ్మీర్ పర్యటన ఉత్కంఠ రేపుతోంది. మంగళవారం జమ్మూకశ్మీర్‌లో అడుగుపెట్టిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పహారీలకు షెడ్యూల్ తెగ హెూదా కల్పించడంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇది నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలో ముసలానికి కారణమైంది. పార్టీలో భిన్నాభిప్రాయాలను బయటపెట్టింది. రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు భాజపా ప్రయత్నిస్తోందంటూ పీడీపీ నేత, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. దీంతో ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. జమ్మూకశ్మీర్‌లో అమిత్‌షా పర్యటన రాజకీయ వేడికి కారణమైంది.

జమ్మూకశ్మీలోని రాజౌరీ, పూంచ్, బారాముల్లా, హంద్వారా జిల్లాల్లో పహారీలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. పహారీ భాష మాట్లాడే వారిని పహారీలుగా పిలుస్తారు. వీరు ఎప్పటి నుంచో తమను ఎస్టీల్లో చేర్చాలని కోరుతున్నారు. ఒకవేళ షెడ్యూల్ తెగకు చెందిన వారిగా వీరిని గుర్తిస్తే భాషా ప్రతిపాదికన ఒక సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించినట్లు అవుతుంది. అయితే జమ్మూకశ్మీర్‌లో గుజ్జర్లు, బకేర్వాల్‌లు ఇప్పటికే ఎస్టీ కోటా పొందుతున్నారు. పహారీలను ఎస్టీల్లో చేర్చడాన్ని వీరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో రాజౌరీ, బారాముల్లాలో మంగళ, బుధవారాల్లో రెండు వేర్వేరు బహిరంగ సభల్లో అమిత్‌షా పాల్గొబోతున్నారు. ఈ రెండు సభలకూ పహారీలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.



**నేషనల్ కాన్ఫరెన్స్‌లో ముసలం..**

అమిత్‌షా పర్యటన జమ్మూకశ్మీర్‌లో కీలక పార్టీ అయిన నేషనల్ కాన్ఫరెన్స్ ముసలానికి కారణమైంది. ఆ పార్టీ కీలక నేత, మాజీ ఎమ్మెల్యే కఫీల్ ఉల్ రెహమాన్ చేసిన ప్రకటన ఆ పార్టీని గందరగోళంలోకి నెట్టేసింది. అమిత్‌షా పర్యటనలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పహారీలకు సూచించారు. ఎస్టీ హెూదా ఇవాళ సాధించలేకపోతే ఇంకెప్పటికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. బుధవారం నాటి అమిత్‌షా పర్యటనకు ఆయన ఏకంగా 20 బస్సులను సిద్ధం చేశారు. దీనిపై నేషనల్ కాన్ఫరెన్స్ అధికార ప్రతినిధి స్పందించారు. రెహమాన్ ప్రకటన తన దృష్టికి రాలేదని, అయినా ఆయన ప్రకటనతో పార్టీకి సంబంధం లేదని పేర్కొన్నారు.

మరోవైపు రాజౌరీకి చెందిన మరో నేషనల్ కాన్ఫరెన్స్ నేత ముక్తాక్ బుకారీ, మరికొందరు నేతలు ఎస్టీ కోటా అంశంలో ఇప్పటికే ఆ పార్టీకి రాజీనామా చేసి భాజపాకు జై కొట్టారు.

అమిత్‌షా పర్యటనలో పాల్గొనాలని పహారీ సామాజిక వర్గానికి జమ్మూకశ్మీర్ మాజీ డిప్యూటీ సీఎం ముజఫర్ బేగ్ సైతం విజ్ఞప్తి చేశారు. గతంలో పీపుల్స్

(మిగతా 2లో)

## ఉల్లాసంగా దసరా ఉత్సవాలు





**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లా కేంద్రం పార్వతీపురంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంగరంగ వైభోగంగా ఆసాంతం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. ఉత్సవాలు సోమ వారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వినోదాత్మకంగా సాగాయి. జానపద కళారూపాలు ధింసా నృత్యం, తప్పెట గుళ్ళు కోలాటంతో పాటు, ఢీ - రంగం - ఆటా బృందం ఫేం రాజేశ్వరి బృందం లోటస్ డాన్స్, ఫెదర్ డాన్స్, జట్టు సంస్థ శాస్త్రీయ నృత్యాలు, జబర్దస్త్ టీం సభ్యులు రాజమౌళి, తన్మయి, గెడ్డం నవీన్ ల వినోద కార్యక్రమాలు, ఆంధ్ర, రాజస్థాన్, కేరళ తదితర వస్త్ర ధారణ ఫ్యాషన్ షో కార్యక్రమాలు అభిమానులను ఉర్రూతలూగించాయి. ఉత్సవాలలో చిన్నారుల వినోద కార్యక్రమాలు - బంగీ రన్నింగ్, ఆర్చెరి, డార్ట్ గేమ్, గన్ షాట్, బాల్ పూల్, ట్రంపోలైన్, స్లైడింగ్ బౌన్స్ ఏర్పాటుతో చిన్నారుల కేరింతలతో నిండాయి.

నారాయణపురం చేనేత వస్త్ర ప్రదర్శన, పొందూరు ఖాది వస్త్ర ప్రదర్శన, ఐటీడీఏ పరిధిలోని వి డి వి కె ఉత్పత్తులు, డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయశాల, గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన, వెలుగు విభాగం ఏర్పాటు చేసిన చెక్క బొమ్మలు, వెదురు బొమ్మలు, సీతంపేట ఐటిడిఏ వారి ఆధ్వర్యంలో సవర ఆర్ట్స్ ప్రదర్శన,

(మిగతా 2లో)

## గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గుర్తుతెలియని రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పార్వతీపురం రైల్వే పోలీసులు ఇచ్చిన సమాచారం వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం నుండి బొబ్బిలి వైపు వెళ్లే రైల్వే ట్రాక్ పై (అప్ లైన్) బెలగాం రైల్వే గేటుకు నర్సిపురం రైల్వే స్టేషన్ కు మధ్యలో గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెంది ఉన్నాడన్న సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా గుర్తు తెలియని రైలు నుండి సుమారు 60 సంవత్సరాలు వయస్సు ఉన్న వృద్ధుడు జారిపడి పోవడం వలన మృతి చెందినట్లు ఉన్న మృతదేహం ఉందని మాసిన తెల్లటి గడ్డం, తెల్లని జుత్తు, లైట్ మెరూన్ లాల్చీ ధరించి ఉన్నాడని, ముఖం ఛిద్రమైవుందని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీలో భద్రపరచినట్లు తెలిపారు. కేసును రైల్వే హెడ్ కానిస్టేబుల్ యు. రమేష్ దర్యాప్తు చేస్తున్నట్లు ఆచూకీ తెలిసిన వారు 9494166837 నంబరును సంప్రదించాలని తెలిపారు.

## కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి రాజాబాబు కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ జిందాల్ విద్యుత్ ప్రాజెక్ట్ కు అవసరమయ్యే వ్యర్థాలను జిందాల్ ప్రాజెక్టు వద్ద డంప్ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జిగ్మా కంపెనీ యొక్క కాలపరిమితి పూర్తయినప్పటికీ ఆ కంపెనీ తమిళ్నాడు నుండి వియర్డ్ వేస్ట్ ను ఇక్కడే డంపింగ్ చేయడం గమనించి శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరవై రోజులలో ఆ కంపెనీ వ్యర్థాలను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు వేరుచేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అలాగే పెద్ద మార్కెట్లోని వ్యర్థాలను ఎంఎస్ఎఫ్ లకు తరలించకుండా నేరుగా కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఏఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో విజృంభిస్తున్న డెంగ్యూ



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో డెంగ్యూ విజృంభిస్తున్నది. మొత్తం కేసుల సంఖ్య వెయ్యికి దగ్గరగా చేరింది. గత వారంలో కొత్తగా 412 డెంగ్యూ కేసులు నమోదు కావడం ఆందోళన రేపుతున్నది. సెప్టెంబర్ నెలలో ఈ వ్యాధి బాగా వ్యాపించింది. సెప్టెంబర్ 28 నాటికి ఆ నెలలో మొత్తం 693 డెంగ్యూ కేసులు రిపోర్ట్ అయ్యాయి. అయితే ఈ ఏడాది ఆరంభం నుంచి సెప్టెంబర్ 21 వరకు 525 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అనంతరం వారం రోజుల్లోనే కొత్తగా 412 డెంగ్యూ కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో మొత్తం డెంగ్యూ కేసుల సంఖ్య 937కు చేరింది.ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఈ నివేదికను సోమవారం విడుదల చేసింది. ఆగస్ట్‌లో కేవలం 75 కేసులు మాత్రమే నమోదైనట్లు తెలిపింది. అయితే డెంగ్యూ వల్ల ఈ ఏడాది ఇప్పటి వరకు ఎలాంటి మరణాలు సంభవించలేదని ఆ నివేదికలో పేర్కొంది.కాగా, 2015లో కూడా ఢిల్లీలో డెంగ్యూ విజృంభించింది. ఆ ఏడాది 10,600కు పైగా మొత్తం కేసులు నమోదయ్యాయి. 1996 నుంచి ఢిల్లీలో ఇంత భారీ సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదు కావడం అదే మొదటిసారి.

## మహాకాళి అవతారంలో రాజశ్యామల అమ్మవారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ శారదా స్వరూపా రాజశ్యామలా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు విశాఖ శ్రీ శారదాపీఠంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో 8వ రోజు రాజశ్యామల అమ్మవారు మహాకాళి అవతారంలో దర్శనమిచ్చారు. లోక కళ్యాణార్థం చండీహోమం రాజశ్యామల హోమం, చతుర్వేద, దేవీ భాగవత పారాయణ పారాయణ చేస్తున్నారు.

**విశాఖ శారదాపీఠం శరన్నవరాత్రుల్లో ఆర్కే రోజా**

విశాఖ శ్రీ శారదాపీఠం శరన్నవరాత్రి మహెూత్సవాలలో మంత్రి ఆర్కే రోజా హాజరయ్యారు. సోమవారం మధ్యాహ్నం పీఠాన్ని సందర్శించిన ఆమె శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠ ప్రాంగణంలో ఇతర దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. మహాకాళి అలంకరణలో దర్శనమిచ్చిన రాజశ్యామలా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. అలాగే మంత్రి రోజాకు అమ్మవారి పట్టు వస్త్రాలను అందించారు. రోజా వెంట ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే అదీప్ రాజ్ తదితరులు ఉన్నారు.



(మొదటి పేజీ తరువాయిలు)

## అందరికీ అందుబాటులో ఉచిత వైద్యం

నిర్వాసితులకు ముడసర్లోవ లో 1536.00 లక్షల పిఏమ్ఎవై నిధులతో నిర్మించిన 320 ఇళ్లను మంత్రి విడదల రజిని ప్రారంభించి అందజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, 11వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, ఆరిలోవ ప్రభుత్వ వైద్య నిపుణురాలు డాక్టర్ అనిత, పలువురు వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి జమ్మూకశ్మీర్‌లో అమిత్‌షా పర్యటన

డెమోక్రటిక్ పార్టీలో కీలక నేతగా ఉన్న పహారీ లీడర్ అయిన ఈయన.. 2020లోనే ఆ పార్టీకి రాజీనామా చేశారు. దీర్ఘకాలంగా ఉన్న ఈ డిమాండ్‌ను అమిత్‌షా నెరవేరుస్తారని భావిస్తున్నానంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు.

**చిచ్చు పెడుతున్నారు: మెహబూబా ముఫ్తీ**

అమిత్ షా పర్యటనపై మెహబూబా ముఫ్తీ ఘాటు విమర్శలు చేశారు. సామాజిక వర్గాల మధ్య భాజపా చిచ్చు పెట్టాలని చూస్తోందని ఆరోపించారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టారని, ఇప్పుడు గుజ్జర్లు, పహారీల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరుతూ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

**భాజపాకు ఓట్లు తెచ్చిపెట్టేనా?**

జమ్మూకశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని కేంద్రం 2019 ఆగస్టులో రద్దు చేసింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను రెండు వేర్వేరు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేసింది. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తుతం లెఫ్టినెంట్ గవర్నర్ పాలిస్తున్నారు. త్వరలో జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల నియోజకవర్గాల పునర్విభజన కూడా పూర్తయ్యింది. ఏ క్షణంలోనైనా ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అయితే, పహారీలకు ఎస్టీ హోదా కల్పించడం ద్వారా రాజకీయంగా భాజపాకు ఓట్లు తెచ్చి పెడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ అమిత్‌షా పర్యటనలో ఈ ప్రకటన ఉంటే.. జమ్మూకశ్మీర్ రాజకీయాలు ఆసక్తిగా మారనున్నాయి.

## ఉల్లాసంగా దసరా ఉత్సవాలు

మన్య దీపిక రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ఉత్పత్తులు, గోగునారు ఉత్పత్తులు, ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసిన నర్సరీ, రుచికరమైన తినుబండారాలు, ఆహార పానీయాలు ఆకర్షించాయి. పార్వతీపురం పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున ఆద్యంతం ఆసక్తికరంగా తిలకించారు. జిల్లాగా ఏర్పడిన అనంతరం మొట్టమొదటి ఉత్సవాలు కావడంతో ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

# తీర పరిశుభ్రతే ప్రథమ కర్తవ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సాగరతీర పరిశుభ్రతే ప్రథమ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా జోడుగుళ్లపాలెంలోని సాగర తీరాన్ని జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్, జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, వై. శ్రీనివాస రావు, జోనల్ కమిషనర్లు బి రాము, శివప్రసాద్, ఫారెస్ట్ ఆఫీసర్, ప్రభుత్వ ఉద్యోగులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎన్జీఓస్, ప్రభుత్వ ఉద్యోగులు, నగర పౌరులతో కలిసి శుభ్రత కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా నగరంలో తీర పరిశుభ్రత కార్యక్రమం చేపట్టడం జరిగిందని, సువిశాలమైన విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కనీస బాధ్యతగా భావించి కృషి చేయాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు యువత ముందుకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పించి నిషేధిత ప్లాస్టిక్ వాడకుండా చూడాలని, వ్యర్థాలు విచ్చలవిడిగా పారవేయకుండా సమీపంలో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లు ఉపయోగించాలని సూచించారు. నగర స్వచ్ఛతలో మన నగరానికి "4వ ర్యాంకు" రావడం శుభపరిణామమని, ఇదే స్ఫూర్తితో పనిచేస్తే మొదటి ర్యాంకు సాధించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. మన నగరానికి ఎంతో మంది పర్యాటకులు దేశవిదేశాల నుండి వస్తారని వారికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలోనే దుకాణాల యాజమాన్యం సాగర తీర పరిశుభ్రతకు కట్టుబడి నిషేధిత ప్లాస్టిక్ వినియోగించ రాదని, ప్రత్యామ్నాయ వస్తువులైన వస్త్ర, నార, పేపరు, చెక్క మొదలైన వస్తువులను ఉపయోగించాలని, ప్రతి దుకాణం ముందు డస్ట్ బిన్లు ఉండేలా విధంగా ఏర్పాటు చేసుకుని నగర పరిశుభ్రతకు సహకరించాలని ఆదేశించారు. అదేవిధంగా సందర్శకులు వారి వెంట తెచ్చుకున్న ఆహార పదార్థాల వ్యర్థాలను డస్ట్ బిన్ల లో వేయాలని సూచించారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన పంజాబ్‌లో సీఎం భగవంత్ మాన్



**చండీగఢ్:** కొన్ని రోజుల కిందట ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో చేపట్టినట్లుగానే.. పంజాబ్‌లో సీఎం భగవంత్ మాన్ కూడా విశ్వాస పరీక్ష పెట్టుకుని నెగ్గాడు. మాన్ ప్రభుత్వానికి అనుకూలంగా 93 మంది ఓటేయగా.. వ్యతిరేకంగా ఒక్క ఓటు కూడా నమోదు కాకపోవడం విశేషం.పంజాబ్‌లో తమ ప్రభుత్వం పట్ల ఆప్ ఎమ్మెల్యేల్లో విశ్వాసం ఉన్నదని స్పష్టం చేసేందుకు భగవంత్ మాన్ విశ్వాస పరీక్షను ఎదుర్కొన్నాడు. సోమవారం పంజాబ్ అసెంబ్లీలో స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వన్ విశ్వాస పరీక్ష నిర్వహించగా.. 90 మంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఓటేశారు. ఒక్కరు కూడా మాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయలేదు. దాంతో విశ్వాస తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. శిరోమణి అకాలీదళ్, బీఎస్పీ కూటమి ఎమ్మెల్యేలు సభలోనే ఉన్నప్పటికీ విశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకించలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరయ్యారు. విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా జలంధర్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే శీతల్ అంగురాల్ బీజేపీ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విశ్వాస పరీక్ష సందర్భంగా చర్చ దాదాపు 2 గంటలపాటు కొనసాగింది.విశ్వాస పరీక్షపై చర్చను ప్రారంభించిన సీఎం భగవంత్ మాన్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో అనేక పథకాలు తీసుకురానున్నమని చెప్పారు. తగినంత డబ్బు లేకపోవడంతో చెరుకు రైతులు వరి పంట వైపు వెళ్తున్నారని విచారం వ్యక్తం చేశారు. చెరకు మద్దతు ధరను రూ.360 నుంచి రూ.380 కు పెంచి ఖజానా నుంచి రూ.200 కోట్లు రైతులకు అందజేస్తామన్నారు. మొహాలీ విమానాశ్రయానికి భగత్ సింగ్ పేరు మార్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సీఎం మాన్ చెప్పారు. హల్వారా విమానాశ్రయానికి కర్తార్ సింగ్ సారభా పేరు పెట్టేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. పంజాబ్ ప్రజలు తమపై నమ్మకంతో అధికారం అప్పగించారని, వారి నమ్మకాన్ని నెరవేరుస్తామని సీఎం మాన్ పేర్కొన్నారు.

**పంచాంగం**

మంగళవారం 4-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

తిథి : నవమి మ. 02.20
నక్షత్రం : ఉత్తరాషాఢ రా. 10.50
వర్జ్యం : ఉ. 07.52 ల 09.21 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


## పదవీ విరమణ చేసిన తర్వాతే నాకు స్వాతంత్ర్యం వచ్చినట్టు అనిపిస్తోంది



భారత ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఇటీవల పదవీవిరమణ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు నెల్లూరులో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కూడా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, ఉపరాష్ట్రపతిగా పదవీవిరమణ చేసిన తర్వాతే తనకు స్వాతంత్ర్యం వచ్చినట్టు అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ప్రొటోకాల్ ఇబ్బందులేవీ లేవని, స్వేచ్ఛగా ఎవరినైనా కలవగలనని పేర్కొన్నారు. తనకు అన్ని పార్టీల నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని వెంకయ్యనాయుడు వెల్లడించారు. రాజకీయాల్లో శత్రువులు ఉండరని, ప్రత్యర్థులు మాత్రమే ఉంటారన్న అంశాన్ని అన్ని పార్టీల నేతలు గ్రహించాలని సూచించారు.

అటు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ప్రసంగిస్తూ... నెల్లూరు జిల్లాలోని ఓ చిన్న గ్రామం నుంచి వచ్చిన వెంకయ్యనాయుడు భారత ఉపరాష్ట్రపతిగా ఎదిగారని, క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనంగా నిలిచారని కొనియాడారు. వెంకయ్యను తాము గురువులా భావిస్తామని, అలాంటి గొప్ప వ్యక్తితో సన్నిహితంగా మెలిగే అవకాశం తనకు కలిగిందని అన్నారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

● 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.

● మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్‌ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# అమేజాన్ తో కాఫీ బోర్డ్ ఆఫ్ ఇండియా ఒప్పందం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమేజాన్.ఇన్ కాఫీ బోర్డ్ ఆఫ్ ఇండియాతో తన భాగస్వామాన్ని మరియు అమేజాన్.ఇన్ మార్కెట్ ప్రదేశంలో ఎంపిక చేయబడిన ప్రీమియం కాఫీ బ్రాండ్స్ ఆరంభించినట్లు ప్రకటించింది. కాఫీ బోర్డ్ ఆఫ్ ఇండియా దేశంలో కాఫీ పరిశ్రమ కోసం ఒక సంస్థ మరియు వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ నిర్వహిస్తోంది. ఈ సంబంధంతో, 100% అరబికా, & రోబస్టా బ్లెండ్, చిక్ మగలూర్ మరియు కూర్గ్ అరబికాను అందిస్తున్న కర్ణాటక సహా భారతదేశంలో కాఫీని ఉత్పత్తి చేసే ప్రాంతాలు నుండి ప్రీమియం శ్రేణి కాఫీ అమేజాన్.ఇన్‌పై లభిస్తుంది. భారతదేశం కాఫీ సంస్కృతి వృద్ధి చెందుతోంది మరియు కస్టమర్స్ తమకు ఇష్టమైన పానియాన్ని ఆన్ లైన్ లో కొనడానికి అమేజాన్.ఇన్‌పై ఉత్తేజభరితమైన ఆఫరింగ్స్ ను ఆశించవచ్చు. ఈ సంబంధంతో, విక్రేతలు మరియు స్మాల్ బిజినెసెస్ లు పండగల సమయంలో పెరిగిన కస్టమర్ డిమాండ్, తమ ఉత్పత్తులను కనుగొనడం మరియు అత్యధికంగా విక్రయించబడటం ద్వారా ప్రయోజనం పొందుతారు

" అమేజాన్.ఇన్‌పై ప్రీమియం నాణ్యత గల కాఫీ శ్రేణిని పొందడానికి మా కస్టమర్స్ ను అనుమతించడానికి మేము కాఫీ బోర్డ్ ఆఫ్ ఇండియాతో భాగస్వామం చెందడాన్ని ఆనందిస్తున్నాము. మా కస్టమర్స్ కు సురక్షితంగా మరియు వేగంగా డెలివరీ చేసే సౌకర్యంతో విలువైన ఆఫర్స్ కి భారతదేశపు కాఫీ రుచులను అందించడానికి మా ప్రయత్నాలకు అనుగుణంగా చేపట్టాము. భారతదేశానికి చెందిన బ్రాండ్స్ మాతో భాగస్వామం చెందడానికి మరియు అమేజాన్.ఇన్‌పై విక్రయించడానికి విలువ ఇస్తాయి మరియు ఈ ఆఫరింగ్ 'వోకల్ ఫర్ లోకల్' ను పెంచడానికి ఒక సాధనం. రాబోతున్న పండగల సీజన్ లో, ఇలాంటి సంబంధాలు భారతదేశపు గొప్ప సామాజిక-సాంస్కృతిక నేపథ్యానికి ప్రాతినిధ్యంవహించే విస్తృత శ్రేణి ప్రాంతీయ ఉత్పత్తులను కస్టమర్స్ కు అందచేయడానికి అమేజాన్.ఇన్ కు మద్దతునిస్తాయి" అని నిషాంత్ రామన్, డైరక్టర్ - ఐఎన్ కంజ్యూమబుల్స్, అమేజాన్ ఇండియా అన్నారు.

"ఇప్పుడు, మేము కూర్గ్ అరబికా కాఫీ (జీఐ), చిక్ మగలూర్ అరబికా కాఫీ (జీఐ), 100% అరబికా కాఫీ, ' ఇండియా కాఫీ' బ్రాండ్ క్రింద అరబికా మరియు రోబస్టా బ్లెండ్ మరియు తక్కువ ధరకు లభించే కాఫీలైన 100% అరబికా & 'కాఫీస్ ఆఫ్ ఇండియా' బ్రాండ్ క్రింద అరబికా మరియు రోబస్టా బ్లెండ్ వంటి నాలుగు ప్రీమియం కాఫీస్ ఆరంభించడం ద్వారా మేము మా విస్తరణను వ్యాప్తి చేస్తున్నాము.

# మహాత్మా గాంధీ కి ఘన నివాళి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మహాత్మ గాంధీ 153 వ జయంతిని పురస్కరించుకొని చింతపల్లి పాత బస్టాండ్ కూడలి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు సల్ల రామకృష్ణ ముందుగా జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని జరుపుకోవాలని సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడిని అందరూ స్మరించు కోవాలని కోరారు, ఈ కార్యక్రమం లో చింతపల్లి బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులు, దేపూరు సోమలింగం, మండల కార్యదర్శి మాతే లక్ష్మణరావు, గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు గొర్లె సోమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలుగా గందం జయమ్మ



**పాడేరు, ఎటపాక/ (విశాఖ సమాచారమ్):** భారతీయ జనతా పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలుగా ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన గంధం జయమ్మ ను నియమించినట్లు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాకరపల్లి సుబ్రహ్మణ్యం. సోమవారం ప్రకటించారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ,పార్టీ బలోపేతానికి విశేష కృషి ని గుర్తించిన పార్టీ అధిష్టానం ఆమెను నియమించినట్లు కాకర్ల శుబ్రహ్మణ్యం,ప్రధాన కార్యదర్శి ఐవి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని ఆమె అన్నారు.

# అంతర్జాతీయ కార్మిక సంఘీభావం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డబ్ల్యుఎఫ్‌టియు పిలుపు మేరకు జివియంసి గాంధీ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక సంఘీభావ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నరసింగరావు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక సమాఖ్య (డబ్ల్యుఎఫ్‌టియు) 1945 లో చెకోస్లోవేకియా రాజధాని ప్రాగ్ లో పుట్టిందన్నారు. ఈ సంస్థ ఏర్పడి గత 77 సం.లలో ప్రపంచవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలను బలపరచడంలో అగ్రభాగాన ఉందని, ప్రతి సంవత్సరం ఒక నినాదంతో అంతర్జాతీయ సంఘీభావాన్ని తెలియజేస్తుందని ఈ సంవత్సరం నినాదం "యుద్ధాల భారాలు మాపై మోపవద్దు. కార్మికుల జీతాలు వెంటనే పెంచాలి" అని పిలుపునిచ్చిందన్నారు. కామ్రేడ్ లెనిన్ చెప్పినట్లుగా సామ్రాజ్యవాదం ఉన్నంత కాలం యుద్ధాలు అనివార్యం. యుద్ధాల పేరుతో పలుదేశాల్లోని కార్మిక వర్గం పై యుద్ధాల భారాన్ని మోపుతున్నారు. నేడు జరుగుతున్న ఉక్రేన్ రష్యా యుద్ధం అమెరికా ప్రోత్సాహమేనని, నాటో సైన్యాన్ని రష్యా వాకిట్లో ఉంచాలని, ఉక్రేన్‌ని ఉసిగొలిపిందని, ఈ యుద్ధం వల్ల నష్టపోతున్నది రష్యా, ఉక్రేన్ కార్మికులు, ప్రజలు అన్నారు. ఆయుధాలు అమ్ముకొని లాభపడిరది అమెరికాయని, "ఇండియా పాకిస్తాన్" అయినా "ఇజ్రాయిల్ పాలస్తీనాల్కెనా", "ఇరాన్-ఇరాక్ " అయినా అమెరికా ఇద్దరికీ ఆయుధాలు అమ్ముకొని ప్రపంచంపై పెత్తనం చేస్తున్నదన్నారు. ప్రపంచంలో శాంతికి భంగం కలిగిస్తున్నది అమెరికా దాని మిత్ర దేశాలేయని, అమెరికాకు ఆప్తమిత్ర దేశమైన దక్షిణ కొరియాకు చెందిన పోస్కో కంపెనీ విశాఖ స్టీల్‌ను కబళించాలని చూస్తున్నదన్నారు. భారతప్రభుత్వం అమెరికా, విదేశీ విధానాలను బలపరుస్తూ "హౌడీ, మోడీ" అని పెద్ద హంగామా చేస్తుందన్నారు.

రష్యా, ఉక్రేయిన్ యుద్ధం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత ఏర్పడిరదని, అంతర్జాతీయంగా గత 7 సం.లు పెట్రోలియం ధరలు బాగా తగ్గినా మన దేశంలో ఏ మాత్రం మోడీ ప్రభుత్వం తగ్గించలేదన్నారు, నేడు పెట్రోలియం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, కోవిడ్ కాలంలో కష్టాల్లో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఏమీ సహాయపడలేదని కానీ భారాలు మాత్రం పెంచిందని, భారత్ చుట్టూ ఉన్న అన్ని దేశాలతో మోడీ కి వివాదాలేనని చైనా దిగుమతులపై ఆంక్షల వల్ల మందులు, గ్రానైట్ లాంటి అనేక పరిశ్రమల్లో సమస్యలు తీవ్రమయ్యాయన్నారు. భారీ పరిశ్రమలు అమ్మడం, విద్యుత్, ప్రైవేటీకరణ విధానాల వల్ల ఈ రంగాల్లో ఉద్యోగాలు పోవటం, కార్మికులపైన, ప్రజలపైన విద్యుత్ భారాలు పెరిగాయని, ఆర్థిక ఆంక్షల పేరుతో నిత్యావసర సరుకులు, మందులు పసిపిల్లల పాలపౌడినీ కూడా డబ్బులు పెట్టి కొనుక్కోవటానికి కూడా క్యూబా, సిరియా, వెనుజులా వంటి అనేక దేశాలను అనుమతించకపోవటం దుర్మార్గన్నారు. "యుద్ధ భారాలను ప్రజలపై మోపవద్దునని", కార్మికులకు అన్ని దేశాలలోను జీతాలు పెంచాలని డబ్ల్యుఎఫ్‌టియు పిలుపును సిఐటియు సంపూర్ణంగా బలపరుస్తున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కె.ఎం.శ్రీనివాస్, ఆర్‌కెఎస్‌వి. కుమార్, కె.కుమార్‌మంగళం, పి.మణి, జి.అప్పలరాజు, చంద్రమౌళి, వి.క్రిష్ణారావు, పి.వెంకట రావు, ఎం.సుబ్బారావు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో మెగా రక్తదాన శిబిరం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** చిట్టివలస దరి గుడివాడ శ్రీ తోగాలమ్మ తల్లి గుడి ప్రాంగణంలో ఉత్తరాంధ్ర అఖిల పక్ష వీర సైనికులు అధ్వర్యంలో రక్తదాన శిబిరంలో ఆంధ్రప్రదేశ్ సైనిక హక్కులు పోరాట సమితి ఆర్గనైజర్ సెక్రటరీ చిల్ల వెంకటరెడ్డి 13 వ సారి రక్తదానం చేసి శ్రీకారం చుట్టారు. పిమ్మట విజయవాడ ఏపీ కవాతు(డ్రిల్ పెరేడ్) లో పాల్గొన్న మాజీ సైనికులకు, విశాఖ మద్దిలపాలెం లో 1974 లో స్థాపించిన సైనిక సంఘంకి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తూ, అచ్చట ఉన్న సైనికులను ఐక్యతగా నడిపిస్తున్న కాకి వెంకట రమణరెడ్డి (ఈశ్వరమ్మ) దంపతులకు, గూడేపువలస (భోగాపురం) నుండి ఒకేఇంటిలో ఆర్మీలో సేవలు అందించిన మట్టావారి నల్గురు అన్నదమ్ములకు, పలు సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్న సైనికులుకు సన్మాన ప్రక్రియ చేపట్టటం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులు గా పాల్గొన్న జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ మజ్జి కృష్ణారావు మాట్లాడుతూ మాజీ సైనికులు ఇండ్ల స్థలాలు మరియు ఉపాధి విషయంలో చాలా చక్కగా భోదించటం,. చిట్టివలస ఎస్.బి.ఐ బ్రాంచి మేనేజర్ నాగేశ్వరావు %శ్రీ%మాట్లాడుతూ సైనికులు వివిధ రకాల లోన్లుపై వర్ణించటం,.ఎ.పి హక్కులు పోరాట సమితి వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ సైనికులు హక్కులు ఎలా సాధించ గలిగామో విశదీకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో హెూనరరీ ఆఫీసర్స్, డిప్యూటి మేనేజర్ ఖాదర్ సరీఫ్ వగైరాలు పాల్గొన్నారు. ఇప్పటికి మూడు సార్లు రక్తదాన శిబిరం నిర్వహించి సుమారు 200 యూనిట్లు రక్తదానం చేసి ప్రాణదాతలం అయ్యాము.

# కోట్ని వీధిలో 3000 మందికి అన్న సమారాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శరన్నవరాత్రి సందర్భంగా స్థానిక కోట్నీ వీధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం సుమారుమూడు వేల మందికి భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. పట్టణ సీఐ దాడి మోహన్ రావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి, రమేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్న సమారాధనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు. అప్పికొండ రవిశంకర్, గొంతున శివశంకర్, కోరుకొండ రమేష్, కోరుకొండ కాశి, కోట్ని కొండలరావు,కోట్ని రామకృష్ణ, పొలిమేర మణ, ప్రజలు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యండి ,మద్యపాన నిషేధం చెయ్యాలి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు విశాఖ సమాచారామ్ అక్టోబరు 3 రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలని మోసాగించిందని మద్యనిషేధం చేస్తామని, ప్రతీ ఏటా యువత కు జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని ప్రజలను మోసాగించిందని జాబ్ కాలెండర్ ,సంపూర్ణ మద్యనిషేధం అమలు చేయాలని ప్రభుత్వాన్ని బీజేపీ ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ రవి కుమార్ పెనుమాక డిమాండ్ చేశారు, మంగళవారం ఆయన పాడేరు లో పత్రికలు కు విడుదల ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం మాత్రం మద్యపాన నిషేదం చేస్తానని చెప్పి మహిళలను మోసం చేసి , ప్రతి సంవత్సరం ఎ జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తానని యువతను మోసం చేసి , నిత్యావసర ధరలు తగ్గిస్తానని ప్రజలను మోసం చేసి , దేశమంతా పెట్రోలు ధరలు తగ్గిస్తే , మన రాష్ట్రంలో ఒక్క పైసా కూడా తగ్గించకుండా వాహనదారులను , ఇసుక , సిమెంటు ధరలను విపరీతంగా పెంచేసి , లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను మోసం చేసి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి మోసపూరిత విధానాలను బీజేపీ ప్రజల ముందు ఉంచుతోంది . మరోవైపు రాష్ట్రంలో మూడు రాజదానులు పేరుతో రెండు పార్టీల మధ్య జరుగుతున్న రాజకీయ పోరులో రాయలసీమ , ఉత్తరాంధ్ర , కోస్తా ప్రాంతాలు అభివృద్ధి లేమితో నలిగిపోతున్నాయి . రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను , ఉత్తరాంధ్రాలో పెండింగ్ ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం గాలికొదిలేసింది . వైసీపి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య పెరిగిపోయింది. అవినీతి తారాస్థాయికి చేరుకున్నది . కేంద్రం ఇస్తున్న నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్న ప్రస్తుత తరుణంలో సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించవలసిన రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ విద్యాసంస్థలకు , నూతన పరిశ్రమలకు



, రైల్వే ప్రాజెక్టులకు భూములు కేటాయింపులు చేపట్టకపోవడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను ఇవ్వకపోవడం మూలంగా రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులు నేడు సకాలంలో పూర్తి కాకుండా పెండింటలో ఉన్నాయి దీనికి కారణం వైసీపి ప్రభుత్వమే .కారణ అని ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక అన్నారు.

# శ్రీ నూకంబిక ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు, హెూమాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లిశ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు రేజేటి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో మండపంలో రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు.

కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించే, దసరా నవరాత్రులు ఆలయం వద్ద ఉచిత అన్నదానం విరాళం దాతలు పిళ్ళా సూర్య జనార్దన్ రావు, రమణ బాబు, వీర శివ కిషోర్, కర్రి అప్పారావు, దొడ్డి వరహా శ్రీనివాసరావు, చంద్రశేఖర్,దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ధ లక్ష్మి నగేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రితో పార్లమెంట్ సభ్యులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తిరుమల తిరుపతిలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు గిరిరాజ్ సింగ్ నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప తో కలిసి పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయంలో ఘనంగా ముత్తైదువులకు వాయనాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం సతకం ప ట్టు వద్ద వేంచేసి యున్న కనకదుర్గ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆలయం వద్ద ముత్తైదువులకు వాయ నాల కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. వాయినాలు శాశ్వత విరాళ దాతలు ప్రముఖ వర్తకులు మల్ల జగ్గప్పారావు, బిల్డర్ కాంద్రేగుల నాయుడు, ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అమ్మవారి ఆలయం వద్ద మల్ల జగ్గప్పారావు దంపతులు, ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాడు దంపతులు పెద్ద సంఖ్యలో వచ్చిన ముత్తైదువులకు వాయనాల అందజేశారు. అమ్మవారి ని మహిళలు భక్తి ప్రభత్తులతో దర్శనం చేసుకుని అనంతరం వాయనాలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పివి రమణ ,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు సూరిశెట్టి హృదయ్ దితరులు పాల్గొన్నారు. మహిళలు వందలాదిగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారి పసుపు కుంకుమ గాజులు జాకెట్ ముక్క అమ్మవారి ప్రసాదంతో కూడిన వాయనాలను స్వీకరించి అమ్మవారి పట్ల తమ భక్తి ని ఆనందాన్ని చాటుకున్నారు.

# దీపారాధనను ప్రారంభించిన డిఎస్పి శ్రీనివాసరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విజయరామరాజుపేటలో శ్రీ నవ దుర్గ శక్తి పీఠం దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడ డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నిర్వహించిన దీపారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద రవి , రాష్ట్ర కార్యదర్శి పలకా రవి , గురు భవానీ బోండా ప్రసాద్ , పలక తులసి, పలక మణికంఠ, పలక నాగు, పలక సురేష్, బోండా బాస్కర్ , పలక నాగు, అయినల రవి పాల్గొన్నారు.

# వీరికి అధిక కొలెస్ట్రాల్ ముప్పు.. 100 రెట్లు ఎక్కువగా ఉంటుంది..!



మన శరీరానికి కొలెస్ట్రాల్ చాలా అవసరం. ఆరోగ్యకరమైన కణాలను నిర్మించడానికి మన శరీరానికి కొలెస్ట్రాల్ అవసరం. శరీరంలో జీవసంబంధ విధులు నిర్వహించాలంటే.. కొలెస్ట్రాల్ చాలా అవసరం. ఇది శరీరంలో ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్, అడ్రినల్ వంటి హార్మోన్ల తయారీలో సహాయపడుతుంది. శరీరంలో విటమిన్ D ఉత్పత్తికి కొలెస్ట్రాల్ అవసరం. మితిమీరితేనే.. ముఖ్యంగా చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువైతేనే ప్రమాదం. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) రక్తంలోంచి చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించటానికి తోడ్పడుతుంది. భారతదేశం నగరాల్లో 25-30% మంది, గ్రామాల్లో 15-20% మంది ప్రజలు అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువైతే.. గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

కొన్ని ఆరోగ్య పరిస్థితులు, నిశ్చల జీవనశైలి, కుటుంబ చరిత్ర అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతుందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వెల్లడించింది. కొన్ని రకాల అలవాట్లు ఉన్నవారికి, వంశ చరిత్ర అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. వీరికి అధిక కొలెస్ట్రాల్ ముప్పు ఎక్కువగా ఉంటుంది.

సంతృప్త కొవ్వు తీసుకునేవారికి..

సంతృప్త కొవ్వు, ట్రాన్స్ ఫ్యాట్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకునే వారికి కొలెస్ట్రాల్ ముప్పు ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. నెయ్యి, వెన్న, కేక్, రెడ్ మీట్, బేకరీ పదార్థాలు, చీజ్ వంటి ఆహార పదార్థాలలో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటాయి. ఈ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకుంటే.. గుండె జబ్బుల ప్రమాదం పెరుగతుంది.

వ్యాయామం అలవాటు లేనివారికి..

ఎక్కువ కాలం ఆరోగ్యాంగా జీవించడానికి ప్రతిరోజూ కనీసం ఇరవై నిమిషాలైనా వ్యాయామం చేయాలి. మీకు వ్యాయామం చేసే అలవాటు లేకపోయినా, ఏ విధమైన శారీరక శ్రమ లేకపోయినా.. మీ రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మీరు బరువు ఎక్కువగా ఉంటే.. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని వెల్లడించింది.

**స్మోకింగ్..** స్మోకింగ్ కారణంగా మీ రక్త నాళాలు దెబ్బతింటాయి. స్మోకింగ్ వల్ల మీ రక్త నాళాలలో కొవ్వు ఎ్కకువగా నిల్వ ఉండే అవకాశం ఉంటుంది. ధూమపానం అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్‌ను కూడా తగ్గిస్తుంది.

**ఫ్యామిలీయల్ హైపర్ కొలెస్టెరోలేమియా..** కొంతమందికి ఫ్యామిలీయల్ హైపర్ కొలెస్టెరోలేమియా అని పిలిచే.. వారసత్వం జన్యుపరమైన పరిస్థితి ఉంటుంది. చాలా తక్కువ సాంద్రత ఉన్న లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ కారణంగా ఈ పరిస్థితి చిన్న వయస్సులోనే మొదలవుతుంది. దీనికి చికిత్స చేయకపోతే, వయస్సు పెరిగే కొద్దీ మరింత తీవ్రమవుతుంది.

**వయస్సు కూడా ఒక కారణం..** మీరు వయస్సు పెరిగే కొద్దీ.. కొలెస్ట్రాల్ ప్రమాదం పెరుగుతుంది. మన శరీరం వయస్సు పెరిగే కొద్దీ.. రక్తం నుంచి కొలెస్ట్రాల్‌ను తొలగించలేకపోతుంది. దాదాపు 55 సంవత్సరాల వయస్సులో, పురుషుల కంటే స్త్రీలలో చెడు కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది.

# రక్షించేవే భక్షించడం మొదలు పెడితే.. లూపస్ అంటే ఏంటి?



మనల్ని కాపాడాల్సిన ఒంట్లోని రోగనిరోధక వ్యవస్థ.. మనపైనే దాడి చేయడానికి లూపస్ ను ఉదాహరణ చెప్పవచ్చు. లూపస్ వచ్చిందంటే ఇది ఎక్కడో ఒక చోటుకు మాత్రమే పరిమితం కాదు. చర్మం దగ్గరి నుండి గుండె, కిడ్నీలు, కళ్లు, ఊపిరితిత్తులు వంటి అన్ని అవయవాల వరకు రోగనిరోధక వ్యవస్థ దాడి చేస్తుంది. లూపస్ చాలా ప్రమాదకరమైనది. అయినప్పటికీ దీని నుండి బయటపడే వీలు ఉంది. మనల్ని కాపాడాల్సిన రోగనిరోధక వ్యవస్థ మనపైనే దాడి చేయడాన్ని ముందే గుర్తించడం అత్యంత కీలక.

లూపస్ అంటే ఏంటి ఇంట్లోకి దొంగలు రాకుండా అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు అలెర్ట్ చేయడానికి కుక్కల్ని పెంచుకుంటాం. కానీ అది మనల్నే దొంగ అనుకుని, లేదా అపరిచిత వ్యక్తి అనుకుని దాడి చేయడమే లూపస్ కు చక్కని విశ్లేషణ.

శరీరంలో రోగనిరోధక వ్యవస్థ ఉంటుంది. దీనినే ఇమ్యూన్ సిస్టం అని అంటారు. ఇది ఒంట్లోకి ప్రవేశించిన హాని కారక బ్యాక్టీరియాను, వైరస్ ను గుర్తించి యాంటీ బాడీలను ఉత్పత్తి చేస్తుంది. హానికారక క్రిములపై దాడి చేయాలని ప్రేరేపించి మనల్ని వాటి నుండి కాపాడుతుంది. ఏ జబ్బు తలెత్తిన అందుకు కారణమైన బ్యాక్టీరియాను, వైరస్ లను రోగనిరోధక వ్యవస్థ నాశనం చేస్తుంది. కొందరిలో ఈ రోగనిరోధక వ్యవస్థ గాడి తప్పుతుంది. అంటే హానికారక బ్యాక్టీరియాకు, మన శరీర కణజాలానికి మధ్య అది తేడాను గుర్తించలేక పోతుంది. దాని వల్ల విపరీతంగా స్పందిస్తుంది. యాంటీబాడీలను విపరీతంగా ఉత్పత్తి చేస్తుంది. ఈ యాంటీబాడీలు మన శరీర కణజాలంపైనే దాడి చేయడం మొదలు పెడతాయి. దీనినే ఆటోఇమ్యూనిన్ అంటారు. ఈ జబ్బులు శరీరంలో ఏదో ఒక చోటుకు మాత్రమే పరిమితం అవుతాయి. కానీ లూపస్ లో శరీరమంతా వ్యాపిస్తుంది. లూపస్ బాధితుల్లో కొందరికి ముఖానికి ఇరువైపులా సీతాకోకచిలుక మాదిరి దద్దుర్లు వస్తాయి. సిస్టమిక్ ల్యూపస్ ఎరిథెమాటసస్(ఎస్ఎల్ఈ) అనే వాడుక భాషలో లూపస్ అంటారు. ఇందులోనూ పలు రకాలు ఉన్నాయి.

# వీరికి థైరాయిడ్ క్యాన్సర్ ముప్పు ఎక్కువ..!



థైరాయిడ్ క్యాన్సర్ కేసులు ప్రపంచవ్యాప్తంగానే కాదు.. భారతదేశంలోనూ వేగంగా పెరుగుతున్నాయి. గత 35 సంవత్సరాలుగా, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనాలు థైరాయిడ్ క్యాన్సర్ ముప్పు.. మూడు రెట్లు పెరిగింది. మన దేశంలో ఏటా 20,000 కంటే ఎక్కువగా థైరాయిడ్ క్యాన్సర్ కేసులు నమోదవుతుండగా... వీళ్లలో దాదాపు 4,000 మంది మృతిచెందుతున్నారు. పురుషుల కంటే.. మహిళలకు థైరాయిడ్ క్యాన్సర్ ముప్పు నాలుగు రెట్లు ఎక్కువ. 30 ఏళ్లలోపు మహిళల్లో థైరాయిడ్ క్యాన్సర్ కేసులు 121% పెరిగాయని ఒక నివేదిక పేర్కొంది. ముప్పై ఐదు నుంచి అరవై ఏళ్ల మధ్య వయస్సు గల మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ తర్వాత.. ఎక్కువగా వచ్చేది థైరాయిడ్ క్యాన్సర్.

ఈ క్యాన్సర్ థైరాయిడ్ గ్రంథిలో మొదలై నెమ్మదిగా వ్యాపిస్తూ ఉంటుంది. థైరాయిడ్ క్యాన్సర్ మొదటి దశలో లక్షణాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. అలసట, చర్మం, వెంట్రుకలు, గోళ్లలో మార్పులు వంట లక్షణాలు కొన్ని కనిపిస్తాయి. థైరాయిడ్ క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే శస్త్రచికిత్స, రేడియేషన్, అయోడిన్ వంటి చికిత్సలతో దీన్ని దాదాపుగా పూర్తిగా నయం చేయవచ్చు.

**థైరాయిడ్ క్యాన్సర్ అంటే..** థైరాయిడ్ గ్రంథి మీద గడ్డ లేదా కణితి అపరిమితంగా పెరగడమే థైరాయిడ్ క్యాన్సర్. ఎక్కువ మందిలో వయసు పెరిగేకొద్దీ కనిపించే కణుతుల్లో 95 శాతం వరకూ క్యాన్సర్ కాని కణుతులే ఉంటాయి. . గొంతు అడుగుభాగంలో, శ్వాసనాళానికి (విండ్‌పైప్) దగ్గరగా థైరాయిడ్ గ్రంథి ఉంటుంది. ఇది సీతాకోకచిలుక ఆకారంలో ఉంటుంది. శరీర జీవక్రియలలో కీలక పాత్ర పోషించే ఈ గ్రంథి హార్మోన్లను విడుదల చేసే గ్రంథి. థైరాయిడ్ శరీర బరువు, రక్తపోటు, హృదయ స్పందన రేటు, రక్త ప్రవాహం, శరీర ఉష్ణోగ్రతలను నియంత్రించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది.

**ఎన్ని రకాలు ఉంటుంది..** థైరాయిడ్ క్యాన్సర్ ఐదు రకాలు ఉంటుంది. వీటిలో పాపిలరీ క్యాన్సర్ ఒకటి. థైరాయిడ్ క్యాన్సర్లలో 80 శాతం ఇవే కనిపిస్తాయి. పిల్లలు రేడియేషన్‌కు గురైనప్పుడు ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుంది. రెండోది ఫాలిక్యులర్ థైరాయిడ్ క్యాన్సర్. మూడవది బెడ్యులరీ థైరాయిడ్ క్యాన్సర్. నాల్గవది ఎనోప్లాసిక్టక్ థైరాయిడ్ క్యాన్సర్. ఇది చాలా తీవ్రమైన, అరుదైన క్యాన్సర్. ఐదవది థైరాయిడ్ లింఫోమా.

**లక్షణాలు..** థైరాయిడ్ క్యాన్సర్ లక్షణాలు క్రమంగా అభివృద్ధి చెందుతాయి. మొదటి దశలో సంకేతాలు, లక్షణాలు ఎక్కువగా కనిపించవు. దీని మొదటి లక్షణం అలసట, జుట్టు, గోర్లు, చర్మంలో కొన్ని మార్పులు కనిపిస్తాయి.

గొంతు బొంగురుపోవడం, మెడ భాగంలో గడ్డ ఏర్పడడం, మింగడంలో ఇబ్బంది తలెత్తడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, లింఫ్ నాళాల్లో నొప్పి, వాపు.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..** పైన పేర్కొన్న లక్షణాలు కనిపిస్తే.. పరీక్షలు చేయించుకోవడం మంచిది. అల్ట్రాసౌండ్, నీడిల్ బయాప్సీ, న్యూక్లియర్ స్కాన్, సిటి స్కాన్, ఎమ్మారై, థైరాయిడ్ ఇమేజింగ్ పరీక్షల ద్వారా థైరాయిడ్ క్యాన్సర్‌ను నిర్ధారించడంతో పాటు వ్యాధి దశ, ఎంతవరకూ వ్యాపించిందనే విషయాలను తెలుసుకోవచ్చు.

# గొంతు ఎలర్జీ వంటి సీజనల్ సమస్యకు ఇలా చెక్ పెట్టండి చాలు



సీజన్ మారగానే గొంతు సంబంధిత సమస్యలు తలెత్తుతుంటాయి. వర్షాకాలంలో, చలికాలంలో చాలా ఇబ్బంది పెడుతుంటుంది. గొంతు ఎలర్జీ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు ఏం చేయాలో చూద్దాం..

వర్షాకాలంలో లేదా చలికాలంలో..శరీరంలో వివిధ రకాల సమస్యలు వెలుగుచూస్తుంటాయి. దగ్గు, జలుబు సమస్యలకు తోడు గొంతు సంబంధిత ఎలర్జీలు వస్తుంటాయి. గొంతులో గరగర, ఎలర్జీలు సమస్యాత్మకంగా మారుతుంటాయి. ఎలర్జీతో బాధపడేవారు కొన్ని రకాల ఆహారపదార్థాలు తీసుకోవడం వల్ల మంచి ఫలితముంటుంది. గొంతునొప్పి గానీ, ఎలర్జీ వంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు ఈ హెల్త్ టిప్స్ పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**అల్లంతో ప్రయోజనాలు** : అల్లంలో గొంతునొప్పి తగ్గించే లక్షణాలు చాలా ఉంటాయి. ఈ సమస్యలతో బాధపడేవారు రోజూ అల్లంను వంటల్లో వినియోగించడం చాలా మంచిది. లేదా సాయంత్రం వేళల్లో అల్లం టీ తాగడం వల్ల గొంతునొప్పి నుంచి విముక్తి పొందవచ్చు. కొద్దిగా అల్లాన్ని టీ లేదా తేనెలో కలుపుకుని తీసుకుంటే మెరుగైన ఫలితముంటుంది. ఎందుకంటే తేనె అనేది చాలా రకాల ఎలర్జీల్ని నియంత్రిస్తుంది. గ్రీన్ టీ కూడా ఎలర్జీని దూరం చేసేందుకు దోహదపడు తుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రి యంట్లు, యాంటీ ఎలర్జిటిక్ ఏజెంట్లు అధికంగా ఉన్నాయి. ఎలర్జీని నియంత్రించేందుకు సహకరిస్తుంది. రోజుకు ఒకట్రెండు కప్పుల గ్రీన్ టీ తీసుకోవడం ఉత్తమం.

**విటమిన్ సి ఉపయోగాలు:** ఇక విటమిన్ సి నిండిన పండ్లను తినడం ద్వారా గొంతులో ఏర్పడే గరగరను తగ్గించుకోవచ్చు. పండ్లలో ఉండే యాంటీ హిస్టమిన్‌తో ఇది కంట్రోల్ అవుతుంది. అందుకే నారింజ, బొప్పాయి, నిమ్మ, కివి వంటి పండ్లు ఎక్కువగా తీసుకోవల్సి ఉంటుంది. ఇక యాపిల్ మరో ముఖ్యమైన పండు. యాపిల్ సైడర్ వెనిగర్‌లో కేవలం ఎలర్జీని తగ్గించే గుణాలే కాకుండా...ఆరోగ్య సమస్యల్నించి ఉపశమనం కల్గించే గుణాలుంటాయి. ఎలర్జీ వల్ల కలిగే దురదను యాపిల్ సైడర్ వెనిగర్ నియంత్రిస్తుంది. ఇక అన్నింటికంటే ముఖ్యమైంది గోరువెచ్చని నీళ్లు. గోరు వెచ్చనినీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి..గొంతులో వేసుకుని పుక్కిలిస్తే సత్వర ఉపశమనం లభిస్తుంది.

ఒమేగా- 3 పుష్కలంగా లభించే ఆహార పదార్థాలతో కూడా ఎలర్జీ తగ్గుతుంది. ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా వాల్‌నట్స్, ఫిష్ ఆయిల్, అవిసె గింజలు, చేపలు, ఆకుకూరలు, గుడ్లు, చిక్కుడు గింజల్లో ఉంటాయి.

# కొబ్బరి నీరు అందరికీ మంచిది కాదు.. ఈ వ్యక్తులకు హాని కలిగించవచ్చు..



సూపర్ ఫుడ్ కేటగిరీలో కొబ్బరి నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే కొబ్బరినీళ్లు తాగడం వల్ల కొంత మంది ఇబ్బంది పడుతున్నారు. కొబ్బరి నీళ్లలో కార్బోహైడ్రేట్లు మరియు పొటాషియం, సోడియం మరియు మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి మరియు ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ మెరుగుపరచడానికి ఇవి ఉపయోగపడతాయి. అయితే కొబ్బరి నీరు అందరికీ ఉపయోగపడదని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వెబ్ఎండీ ప్రకారం, రక్తపోటు లేదా పొటాషియం సమస్యలు ఉన్న వ్యక్తులు వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే కొబ్బరి నీరు త్రాగాలి.

**ఎలక్ట్రోలైట్ అసమతుల్యత..** అధిక పొటాషియంతో సమస్యలు ఉన్నవారు, కొబ్బరి నీరు తాగడం వల్ల వారి శరీరంలో ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఎలక్ట్రోలైట్స్ కంటే కొబ్బరి నీళ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే పొటాషియం స్థాయిలు వేగంగా పెరుగుతాయి. మరియు పక్షవాతం వచ్చే ప్రమాదం ఉండవచ్చు.

**రక్తపోటును తగ్గించవచ్చు..** కొబ్బరి నీళ్ల తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. అటువంటి పరిస్థితిలో, తక్కువ రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే కొబ్బరి నీటిని తీసుకోవాలి.

**బరువు తగ్గాలని అనుకునేవారికి..** కొబ్బరి నీళ్లలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి కొబ్బరి నీళ్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో కేలరీలు పెరగడంతో పాటు మీ బరువు కూడా పెరుగుతుంది.

**సిస్టిక్ ఫ్కెబ్రోసిస్..** సిస్టిక్ ఫైబ్రోసిస్ అనేది జన్యుపరమైన రుగ్మత, ఇది శరీరంలో ఉప్పు స్థాయిలను తగ్గిస్తుంది. కొబ్బరి నీళ్లలో సోడియం చాలా తక్కువగా ఉంటుంది మరియు పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది. సిస్టిక్ ఫైబ్రోసిస్‌లో ఉప్పు స్థాయిలను పెంచడానికి కొబ్బరి నీటిని తీసుకోకూడదు.

**మూత్రపిండాలపై ప్రభావం..** కొబ్బరి నీళ్లలో పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో, మీకు ఇప్పటికే ఏదైనా కిడ్నీ సమస్య లేదా వ్యాధి ఉన్నట్లయితే, మీ వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే కొబ్బరి నీటిని తినండి.

**సర్జరీ చేయించుకున్నవారికి..** మీరు శస్త్రచికిత్సను కలిగి ఉంటే లేదా చేయబోతున్నట్లయితే, శస్త్రచికిత్సకు ముందు లేదా తర్వాత మీ రక్తపోటును సమతుల్యంగా ఉంచడం చాలా ముఖ్యం. కొబ్బరి నీళ్ల తాగడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. అందువల్ల, శస్త్రచికిత్సకు ముందు లేదా తర్వాత కొబ్బరి నీటిని తీసుకోకండి.

# పాలలో దాల్చిన చెక్క పొడి వేసుకుని తాగండి.. డయాబెటిక్ దెబ్బకు కంట్రోల్ అవుతుంది



మన దేశంలనేకాదు ప్రపంచ వ్యాప్తంగా మధుమేహం బాధితుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. మధుమేహం టైప్-1, టైప్-2 మధుమేహం రెండు రకాలు. రెండు రకాల మధుమేహం లక్షణాల గురించి మాట్లాడుతూ.. అవి దాదాపు ఒకే విధంగా ఉంటాయి. డీప్-1, టైప్-2 డయాబెటిస్‌లో రోగికి తరచుగా మూత్ర విసర్జన, తరచుగా దాహం, గాయాలు, అస్పష్టమైన దృష్టిని నయం చేయడానికి సమయం పడుతుంది. మధుమేహం అనేది ప్యాంక్రియాస్ తక్కువ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయడం లేదా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల సంభవించే జీవక్రియ రుగ్మత.

శరీరంలో ఇన్సులిన్ లోపం వల్ల మధుమేహం సమస్య వస్తుంది. ఇన్సులిన్ శరీరంలోని గ్లూకోజ్ స్థాయిని నియంత్రిస్తుంది. అయితే టైప్ 2 డయాబెటిస్‌లో ప్యాంక్రియాస్ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది.. కానీ తక్కువ చేస్తుంది. ఇన్సులిన్ అనేది జీర్ణ గ్రంథి ద్వారా ఉత్పత్తి చేయబడిన హార్మోన్. ఇది ఆహారాన్ని శక్తిగా మారుస్తుంది. ఇన్సులిన్ తక్కువ ఉత్పత్తి రక్తంలో గ్లూకోజ్ మొత్తాన్ని పెంచుతుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడానికి.. మందులు తీసుకోవడం.. ఒత్తిడికి దూరంగా ఉండటం.. ఆహారాన్ని నియంత్రించడం అవసరం. అయితే.. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. షుగర్ సమస్య ఉంటే దాన్ని అదుపు చేయడం కష్టంగా మారుతుంది. అయితే రోజూ కొంత సేపు నడవడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. ఆహారం తిన్న తర్వాత 5 నిమిషాలు నడిస్తే మధుమేహం అదుపులో ఉంటుంది.

టిటీ-2 మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య దేశంలోనేకాదు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా ఉంది. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 5 నుంచి 10 శాతం మంది రోగులు మాత్రమే టైప్ 1 డయాబెటిస్‌తో బాధపడుతున్నారు.

మీరు రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్ చేసుకోవాలని అనుకుంటే.. ముందుగా ఆహారంపై కంట్రోల్ ఉండాలి. శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవాలి. కొన్ని ఎఫెక్టివ్ హెూం రెమెడీస్‌ని తీసుకోవాలి. దేశీ వంటకాల ద్వారా మన వంటగదిలో ఉండే మసాలా దినుసులను సూచిస్తాం. ఇవి రక్తంలో చక్కెరను వేగంగా నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటాయని రుజువు అయ్యింది. చక్కెరను నియంత్రించడానికి, పాలతో దాల్చిన చెక్కను తీసుకోండి. దాల్చిన చెక్క చక్కెరను వేగంగా నియంత్రించే మసాలా అని చెప్పవచ్చు. దాల్చిన చెక్క, పాలు తీసుకోవడం వల్ల చక్కెర ఎలా నియంత్రిస్తుందో తెలుసుకుందాం.

**దాల్చిన చెక్క చక్కెరను ఎలా నియంత్రిస్తుంది..?**

ఆయుర్వేదం ప్రకారం, దాల్చినచెక్క చక్కెరను నియంత్రించడంలో చాలా ప్రభావవంతమైన మసాలా. యాంటీ-ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్న ఈ మసాలా షుగర్‌ను నియంత్రించడంలో ప్రభావవంతమైన పోషకాలతో నిండి ఉంది. కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, బీటా కెరోటిన్, ఆల్ఫా కెరోటిన్, లైకోపీన్, విటమిన్లు ఈ మసాలాలో పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.

దాల్చిన చెక్కను తీసుకోవడం వల్ల డయాబెటిక్ పేషెంట్లలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు దాల్చిన చెక్కను పాలతో కలిపి తీసుకుంటే సహజంగా ఇన్సులిన్ ఉత్పత్తి అయి రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

**దాల్చిన చెక్క పాలను ఎలా తయారు చేయాలి:**

మీరు చక్కెరను నియంత్రించడానికి దాల్చినచెక్క పాలు తయారు చేయాలనుకుంటే.. ముందుగా ఒక పాన్లో ఒక గ్లాసు పాలు వేసి రెండు చెంచాల దాల్చిన చెక్క పొడిని వేసి కొంత సేపు మరిగించాలి. పాలను 5-7 నిముషాలు బాగా మరిగిన తర్వాత వడకట్టి తాగాలి. ఈ పాలలో చక్కెర వేయకూడదు. పాలు గోరువెచ్చగా ఉన్నప్పుడే తీసుకుంటే మంచిది.

# కంప్యూటర్ టైపింగ్‌తో వేళ్లు నొప్పులా.?



ప్రస్తుతం శ్రమకు అర్థం మారిపోతోంది. ఒకప్పుడు విపరీతంగా శ్రామిక శ్రమ చేసేవారు. కానీ ఇప్పుడు పని తీరు మారుతోంది. కంప్యూటర్ల ముందు కూర్చుని పని చేసే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే ఏసీలు, హాయిగా కూర్చొని పని చేయొచ్చు ఏముంది అనేవారు కూడా ఉంటారు. అయితే.. కంప్యూటర్‌ల ముందు గంటల కొద్దీ కూర్చోవడం వల్ల వచ్చే సమస్యలు అన్నీఇన్నీ కావు. వీటిలో ఒకటి వేళ్ల నొప్పులు. గంటల తరబడి టైపింగ్ చేసే వాళ్లకి వేళ్లు నొప్పులు పుడుతుంటాయి. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని సింపుల్ ఎక్సర్‌సైజ్‌లు ఫాలో అయితే సరిపోతుంది. ఇంతకీ ఆ వ్యాయామాలు ఏంటంటే..

ఎక్కువ సేపు టైపింగ్ చేసే వారికి సాఫ్ట్ బాల్‌ను నొక్కడం ద్వారా రిలీఫ్ ఉంటుంది. బాల్‌ను పది సెకన్ల పాటు నొక్కి అలాగే ఉంచాలి. కనీసం 10 నుంచి 13 సార్లు ఇలా చేస్తే వేళ్ల నొప్పులు తగ్గుతాయి.

సహజంగా కంప్యూటర్‌ల ముందు కూర్చునే వారు అదే పనిగా వర్క్ చేస్తుంటారు. అలా కాకుండా కొద్ది సమయం బ్రేక్ ఇస్తుండాలి. ఇలా బ్రేక్ సమయంలో చేతి పిడికిలిని తెరిచి వేళ్లను వీలైనంత వరకు సాగదీయాలి. మళ్లీ పిడికిలిని మూయాలి. ఇలా రిపీట్‌గా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

అప్పుడప్పుడు చేతులను ముందుకు చాచి మణికట్టును చుట్టూ తింపాలి. క్లాక్ వైజ్ డైరెక్షన్‌లో, యాంటీ క్లాక్ వైజ్ డైరెక్షన్‌లో పిడికిలి బిగించి మణికట్టును తిప్పాలి. ఇలా చేయడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

రెండు చేతుల వేళ్లను ఒకదాంట్లో ఒకటి పెట్టి గట్టిగా ప్రెస్ చేయండి. ఇలా 4 నుంచి 5 సార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది. వేళ్ల నొప్పులు తగ్గుతుంది.

చేతి వేళ్లను అప్పుడప్పుడు కదిలించాలి. ఒకే శైలిలో గంటల తరబడి టైపింగ్ చేస్తే వేళ్లలో నరాలు పట్టుకున్నట్టై నొప్పి వస్తుంది. కాబట్టి కొంచెం గ్యాప్ ఇస్తూ చేతి వేళ్లను ఆడిస్తుండాలి.

## భారతీయుల గుండెల్లో చెరగని ముద్ర మహాత్మా గాంధీ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంగ్లేయుల చెరనుండి ఈ దేశాన్ని కాపాడి భారతదేశం ఔనత్యాన్ని పెంచిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు వ్యాఖ్యానించారు.

జాతిపిత మహాత్మా గాంధీ 153వ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 120 వ జయంతిని పురస్కరించుకొని భీమిలి శాఖ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు అధ్యక్షతన భీమిలి కార్యాలయంలో కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, ఈ దేశం నుండి ఆంగ్లేయులను వెళ్లగొట్టడం కోసం గాంధీజీ చేసిన సేవలు గొప్ప ఆదర్శ ప్రాయమని అన్నారు. క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలు చేయడం ద్వారా భారతీయుల్లో చైతన్యం నింపారని గంటా నూకరాజు అన్నారు. అదేవిధంగా దేశ ప్రధానిగా ఉండేటప్పుడు లాల్ బహదూర్ శాస్త్రి తీసుకొచ్చిన సంఘ సంస్కరణలు నేడు భారత్ పటిష్టంగా ఉండేటందుకు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబర జీవితానికి ఆదర్శమని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'మంగళ్ యాన్' కథ ముగిసింది.. బ్యాటరీ డ్రైన్.. ఎందుకిలా?

భారత అంతరిక్ష ప్రయోగాలు ప్రతి ఒక్కటి ఒక్కో అగ్నిపరీక్ష. చాలీచాలని నిధులు.. బయటకు చెప్పుకోలేని ఎన్నో సంస్థలు.. వీటికి మించి అరకొర సాంకేతిక సహకారం.. వీటికి తోడు అంతర్గత రాజకీయాలు.. ఇలాంటి పరిస్థితుల్లోనూ పలు ప్రయోగాల్ని విజయవంతంగా నిర్వహిస్తూ.. విజయ పథాన నడిచే ఘనత ఇస్రో సొంతమని చెప్పాలి. అనూహ్య పరిస్థితుల్లో మొదలైన మిషన్ మంగళ అలియాస్ మంగయాళ్ ప్రయోగం విజయవంతం కావటం.. అది కూడా మొదటి ప్రయత్నంలోనే ఇంతటి భారీ సక్సెస్ ను సొంతం చేసుకోవటం అప్పట్లో హాట్ టాపిక్ గా మారటమే కాదు.. ఈ ప్రయోగ నేపథ్యంతో ఇప్పటికే పలు సినిమాలు రావటం తెలిసిందే.

వీటిల్లో బాలీవుడ్ మూవీ మిషన్ మంగళ పెద్ద సక్సెస్ సాధించింది. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. ఈ ప్రయోగానికి పెట్టిన ఖర్చు రూ.450 కోట్లు అయితే.. ఈ అద్భుత ప్రయోగ నేపథ్యంలో.. అందులో కీలకభూమిక పోషించిన సైంటిస్టుల జీవితాలతో నిర్మించిన ఈ మూవీ ఏకంగా రూ.300 కోట్ల వసూళ్లు సాధించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన ప్రయోగాల్లో మంగళ్ యాన్ ప్రయోగం మొదటి వరుసలో నిలుస్తుంది. అతి తక్కువ బడ్జెట్ తో.. అంచనాలకు మించి పని చేసే ఉపగ్రహాన్ని తయారు చేసిన ఘనత భారత్ సొంతమైంది.

2013 నవంబరు 5న పీఎస్ఎల్ వీ -సి25 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. 2014 సెప్టెంబరు 24న అది విజయవంతంగా మార్స్ లోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు ఎనిమిదేళ్ల పాటు ఈ వ్యోమ నౌక అప్రతిహతంగా తన సేవల్ని అందిస్తూనే ఉంది. నిజానికి ఈ ఉప గ్రహాన్ని కేవలం ఆరు నెలల వరకు మాత్రమే పని చేసేలా తయారు చేశారు. అలాంటిది అందుకు భిన్నంగా ఏడున్నరేళ్ల పాటు ఈ ఉపగ్రహం పని చేయటం విశేషం.

నిజానికి ఇప్పటికి ఈ ఉపగ్రహం పని చేసే అవకాశం ఉంది. కానీ.. అనూహ్యంగా చోటు చేసుకున్న పరిణామాలు ఈ ఉపగ్రహం పని చేయని పరిస్థితి నెలకొంది. సూర్య కాంతితో వీటి సోలార్ ప్యానళ్లు రీఛార్జ్ అయ్యేలా దీన్ని రూపొందించారు. అయితే.. పలు సందర్భాల్లో సూర్య కాంతి లభించని గ్రహణం దశల్ని తప్పించుకోవటానికి ఈ వ్యోమ నౌకను పలుమార్లు కక్ష్య మారుస్తూ ఉండేవారు. ఫలితంగా ఇందులోని ఇంధనం ఖర్చు అయ్యింది.

అయితే.. ఇటీవల కాలంలో వరుసగా గ్రహణ పరిస్థితులు ఎదురయ్యాయి. ఇందులో ఒకటి ఏడున్నర గంటల పాటు సాగే సుదీర్ఘ గ్రహణం కూడా ఉంది. అయితే.. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం గంటన్నర మాత్రమే తట్టుకునేలా ఉపగ్రహ బ్యాటరీని రూపొందించారు. అంతకంటే ఎక్కువ సమయంలో సూర్యకాంతి లభించకుంటే బ్యాటరీ చార్జింగ్ డ్రైన్ అయిపోయే ప్రమాదం ఉంది. తాజాగా చోటు చేసుకున్న ఏడున్నర గంటల గ్రహణ పరిస్థితుల్లో బ్యాటరీ డ్రెయిన్ అయిపోయింది.దీంతో మంగళ్ యాన్ తో సంబంధాలు కోల్పోవాల్సి వచ్చింది.



ఆర్నెల్లు పని చేయాల్సిన ఉప గ్రహం ఏకంగా ఎనిమిదేళ్లు పని చేయటం ఒక విశేషమని చెప్పాలి. ఇక.. తన జీవితకాలంలో అత్యద్భుత సేవల్ని మంగళ్ యాన్ అందించింది. అంగారకుడికి సంబంధించిన 8 వేలకు పైగా ఫొటోల్ని పంపటంతో పాటు.. అంగారక గ్రహం అట్లాస్ ను అందించింది. ఒక భారీ మూవీ బడ్జెట్ కంటే తక్కువ ఖర్చు పెట్టి నిర్మించిన మంగళయాన్ సేవలు ముగిసే నాటికి మరో ఉపగ్రహ పరీక్షను నిర్వహించి ఉండాల్సింది. కానీ.. భారత సర్కారు ఆ దిశగా అడుగులు వేయకపోవటం గమనార్హం. ఇకపై.. మంగళ్ యాన్ ఉప గ్రహం అన్నది ఒక గతం.. ఒక చరిత్ర. అదెప్పుడూ భారతీయులకు మరింత గర్వాన్ని కలిగించిన ప్రయత్నంగా మాత్రం మిగులుతుంది.

## విజయనగరం ఉత్సవాలను విజయవంతం చేయాలి



**విజయనగరం:** ఈనెల 9,10,11 తేదీల్లో జరగనున్న విజయనగరం ఉత్సవాలని విజయవంతం చేసేందుకు ప్రతీఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి కోరారు. గతం కంటే వైభవంగా ఈ సారి ఉత్సవాలకు ఏర్పాట్లను చేస్తున్నట్లు చెప్పారు. సంప్రదాయ వేదికలతోపాటు ఈ సారి కొత్తగా మన్నార్ రాజగోపాలస్వామి ఆలయంలో పద్యపఠనం, అవధానం ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిల్పారామంలో వివిధ జానపద క్రీడల ప్రదర్శన జరుగుతుందని చెప్పారు. రెవెన్యూ హోమ్‌లో పాటల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, విజయనగరం ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలు జరిగే వేదికలను కలెక్టర్ సూర్యకుమారి, సోమవారం సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు.

అయోధ్యా మైదానాన్ని కలెక్టర్ ముందుగా సందర్శించారు. మెగా కల్చరల్ ఈవెంట్ కోసం మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను, వయోజన విద్యాశాఖ డిడి కోట్ల సుగుణాకరరావు, సిపిఓ పి.బాలాజీ వివరించారు. వేదికను మైదానం మధ్యలో ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా పార్కింగ్ కోసం స్థలాన్ని విడిచిపెట్టాలని, గ్యాలరీని బాగుచేసి, ప్రేక్షకులు కూర్చొనేవిధంగా ఏర్పాటు చేయాలని, మైదానంలోని పిచ్చిమొక్కలను తొలగించాలని కలెక్టర్ సూచించారు. అమ్మవారి జాతరకు వచ్చే భక్తులు పార్కింగ్ కోసం ఇబ్బంది పడకుండా, తగిన ఏర్పాట్లు చేయాలని, డిఎస్పీ త్రినాథ్‌కు కలెక్టర్ సూచించారు.

సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే ఆనందగజపతి ఆడిటోరియంను సందర్శించారు. అక్కడ చేస్తున్న ఏర్పాట్లను మెప్మా పిడి సుధాకరరావు, డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, మున్సిపల్ ఇఇ శ్రీనివాసరావు వివరించారు. ర్యాలీ అనంతరం నిర్వహించే కళారూపాల ప్రదర్శన కోసం చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. సుమారు పదివేల మంది ర్యాలీలో పాల్గొంటారని, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ నమూనాలను ప్రదర్శించే టిటిడి కల్యాణ మండపం, నాటక ప్రదర్శన జరిగే గురజాడ కళాక్షేత్రం, మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలను పరిశీలించారు. ఫల పుష్ప ప్రదర్శనను ఏర్పాటు చేసే సంగీత కళాశాలవద్ద ఎల్ఇడి లైట్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించే కోటను సందర్శించారు. కోటవద్ద చేస్తున్న ఏర్పాట్లను, వేదిక ఇన్‌ఛార్జ్, సమగ్ర శిక్ష ఎపిసి పి.ఏ.స్వామినాయుడు, స్వాగత ద్వారం గురించి, జిల్లా గృహనిర్మాణశాఖాధికారి ఎస్‌వి రమణమూర్తి వివరించారు. అవధానం, పద్యపఠనం, బుర్రకథలు, హరికథలు జరిగే శ్రీ మన్నార్ రాజగోపాల స్వామి ఆలయాన్ని సందర్శించారు. దక్షిణవైపు కూడా ద్వారాన్ని ఏర్పాటు చేస్తే, అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని, తాత్కాలికంగా అయినా, ద్వారాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రాజీవ్ క్రీడా మైదానాన్ని సందర్శించి, విద్యార్థులకు క్రీడా పోటీలపై సెట్విజ్ సిఈఓ రామానందంతో చర్చించారు. ఈ పర్యటనలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, హౌసింగ్ పిడి ఎస్‌వి రమణమూర్తి, ఆయా వేదికల ఇన్‌ఛార్జి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేలిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం

### బాలుడు మృతి



ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు కొనాలంటే జనాలు జంకుతున్నారు. నిత్యం ఏదో చోట ఎలక్ట్రిక్ వాహనాలు పేలిపోతున్నాయి. కొన్ని చోట్ల ప్రాణాలు కూడా పోతున్నాయి. తాజాగా ఛార్జింగ్‌లో ఉన్న ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ పేలిపోవడంతో బాలుడు మృతి చెందాడు. మహారాష్ట్రలోని వసాయ్‌లో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.

ఉదయం 5 గంటలకు తూర్పు వసాయ్‌లోని రాందాస్ నగర్‌కు చెందిన షానవాజ్ అన్సారీ సెప్టెంబరు 23వ తేదీ రాత్రి తన ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీకి ఛార్జింగ్ పెట్టాడు. అనంతరం ఇంట్లో అందరూ పడుకున్నారు. ఉదయం 5 గంటల సమయంలో బ్యాటరీ ఒక్కసారిగా పేలిపోయింది. ఆ సమయంలో బైక్ పక్కనే ఉన్న షానవాజ్ అన్సారీ కుమారుడు షబ్బీర్, తల్లి రుక్సాన్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. షబ్బీర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

సెప్టెంబర్ 27న కొద్ది రోజుల క్రితం నపర్తి జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం పేలిపోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడేలేదు. వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి న్యూటౌన్ కాలనీలోని ఓ ఇంట్లో ఖాసీం, విష్ణు, రాములు రెంట్ కు ఉంటున్నారు. సెప్టెంబర్ 27న రాత్రి విష్ణు స్నేహితుడు కిశోర్ వీరు రెంట్ కు ఉంటున్న ఇంటి ఆవరణలో తన ఎలక్ట్రిక్ వాహనాన్ని ఛార్జింగ్ చేశారు. ఛార్జింగ్ పూర్తయిన తర్వాత కిశోర్ పైకి వెళ్లి పడుకున్నాడు.

విద్యుత్తు మీటర్లు, తలుపులు అర్ధరాత్రి ఛార్జింగ్ చేసిన విద్యుత్తు వాహనం (ఈవీ) బ్యాటరీ నుంచి మంటలు చెలరేగాయి.ఆ మంటలు పక్కనే ఉన్న మరో రెండు ద్విచక్ర వాహనాలు, ఒక సైకిల్ అంటుకుని అవి దగ్ధమయ్యాయి. దగ్గరలోనే ఉన్న విద్యుత్తు మీటర్లు, తలుపులు కూడా కొంత కాలిపోయాయి. ఇంటి పై అంతస్థులో నిద్రిస్తున్నవారు భయాందోళనకు గురయ్యారు. మెట్ల ద్వారా కిందికి దిగలేక తాళ్ల సాయంతో కిందికి దిగారు.

## పండగలు సందర్భంగా చుక్కలనంటిన నిత్యావసర సరుకుల ధరలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** విజయదశమి (దసరా) పండగ సందర్భంగా కందిపప్పు,పంచదార, వంటనూనె.రేషన్ డిపోల ద్వారా ఇవ్వాలని సిపిఎం పార్వతీపురం పట్టణ కమిటీ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, పట్టణ కమిటీ సభ్యులు పాకల సన్యాసిరావు.ఆధ్వర్యంలో ఈరోజు వేమకోటివారి వీధిలో రేషన్ డిపో బండి వద్ద రేషన్ డిపో లబ్ధిదారులతో కలసి నిరశన తెలిపారు.ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు.మాట్లాడుతూ దసరా,దీపావళి,సంక్రాంతి పండగల సందర్భంగా గతంలో మాదిరివలె రేషన్ డిపోల ద్వారా లబ్ధిదారులైన ప్రజలకు పంచదార, కందిపప్పు, మంటనూనె ఇవ్వాలని అన్నారు.కేరళ సిపిఎం రాష్ట్ర ప్రభుత్వం 18 రకముల నిత్యవసర వస్తువులు రేషన్ డిపోలద్వార అక్కడ ప్రజలకు ఇస్తున్నదని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు హనుమంతు రాము,నేరడ బిల్లి గౌరీ.మరియు బూర్లి వెంకటేశు, కొత్తగుండు గణేష్ లాడిఅశోక్ మహిళలు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** అడ్డాపుశీల సచివాలయం , కోటవానివలస, బంటువానివలస & పి ఎన్ ఆర్ వలస గ్రామములలో మూడవ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను నేరుగా వారి గడపల వద్దనే కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను మరొకసారి గుర్తుచేస్తూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకుంటున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం రూరల్: పార్వతీపురం మండలం అడ్డాపుశీల సచివాలయం పరిధిలో గల కోటవానివలస, బంటువానివలస గ్రామములలో ఈరోజు మూడవ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించడం జరిగింది. ముందుగా కోటవానివలస గ్రామంలో ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సహాయాన్ని వివరిస్తూ ప్రతీ ఒక్కరూ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు మీ అందరి ఆశీర్వాదములు కావాలి అని ఎమ్మెల్యే ప్రజలను కోరడం జరిగినది. అలానే అర్హత కలిగి ఏమైనా సంక్షేమ పథకాలను పొందలేక పోతున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని వారికి అర్హత మేరకు సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవడం జరిగునది. అనంతరం బంటువానివలస గ్రామాలలో గడప గడప కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు కొరుకున్నట్టులుగా రోడ్డు నిర్మాణం, మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, మండల జెడ్పీటీసీ బలగ రెవతమ్మ, ఏఎంసి చైర్ పర్సన్ ఏం భాగ్యశ్రీ, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాథ రావు, పూడి శంకరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, స్థానిక సర్పంచ్ అర్ పోళమ్మ, ఎంపీటీసీ ఎస్ కృష్ణ, మండల అధికారులు ఎంపిడిఓ, ఏపిఓ, ఏపిఎం, హౌసింగ్ ఏఈ, ఇతర అధికారులు, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, ఎంపీటీసీ బి రవికుమార్, సర్పంచ్లు అర్ రామకృష్ణ, జే ప్రవీణ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు బి నాగేశ్వరరావు, బి రామకృష్ణ, అర్ రామకృష్ణ, పి వెంకట నాయుడు, ఏం శేఖర్, గుంపస్వామి, త్రినాథ, వెంపలి గురురాజు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఠాపురంలో 153వ గాంధీ జయంతి వేడుకలు



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో మహాత్మా గాంధీ 153 వ జయంతి పురస్కరించుకొని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ మరియు జనవిజ్ఞాన వేదిక కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక సూర్య గ్రంథాలయ నుండి బంగారం రావి చెట్టు వరకు మాయదారి మద్యం మాకొద్దు బాబోయ్ అంటూ నినాదాలు తెలుపుతూ ఫ్లాకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో రేపటి తరం కోసం మద్యపాన వ్యతిరేక ఉద్యమం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉభయగోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మద్యం నిషేధం నియంత్రణ కూడా చేయలేక ఏరులై పారించి మద్యాన్ని ఆదాయ వనరుగా చూసి ప్రజల ఆరోగ్యంతోనూ వారి జీవన ప్రమాణాలతో చెలగాటం ఆడుతున్నారని మొత్తంగా అనేక అనర్థాలకు దారి తీస్తున్న ఈ మధ్యన్ని ఆదాయ వనరుగా కొనసాగించడం చాలా సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు సి.స్టాలిన్, కె.ఎమ్.ఎమ్.ఆర్ ప్రసాద్, చల్లా రవికుమార్, ముఖ్య అతిథులుగా సత్య స్కానింగ్ డైరెక్టర్ కాదా వెంకటరమణ, కాకినాడ సి పోర్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎమ్.మురళీధర్, వి. సత్యనారాయణ రెడ్డి,ఎన్. సూర్యనారాయణ,వై నానిబాబు, జి మురళీకృష్ణరావు, కే.అప్పారావు, వి స్టాలిన్,తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం మండలం గ్రీన్ అంబాసిడర్లు బకాయి జీతాలు చెల్లించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలంలో స్వచ్ఛభారత్ గ్రామపంచాయతీ గ్రీన్ అంబాసిడర్లు కి 7 నెలల బకాయి జీతాలు చెల్లించలేదు. దసరా పండుగ వస్తున్న జీతాలు చెల్లించకపోవడం అన్యాయం మండల అధికారులు, జిల్లా అధికారులు వెంటనే చర్య తీసుకుని బకాయి జీతాలు చెల్లించాలని మాకు ప్రభుత్వం న్యాయం చేయాలని అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన తెలియజేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సంఘం అధ్యక్షులు ఎ. సురేష్, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు గొర్లి. వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పంచాయితీ పారిశుధ్యం పనులు చేస్తూ అనారోగ్యం కరమైన పనులు చేస్తున్న వీరికి పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం జీతాలు పెంచుతూ జీవో నెంబర్ 68 జారీ చేసి మూడేళ్లు గడుస్తున్న అమలు చేయడం లేదు వేతనం 10000 ఇవ్వాలని చేసే జీవోని అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రెడ్డి వేణు డిమాండ్ చేశారు. సంఘం నాయకులు ఎస్. సింహాచలం, పోలమ్మ, చిన్న ,ప్రసాదు మాట్లాడుతూ మాస్క్ లు, శానిటైజర్లు, యూనిఫారాలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రిక్షాల రిపేర్లు చేయించాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ఇందిరా, రామారావు, సిహెచ్.చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రులు

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** మండలం పి రాయవరం గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా సుమారు మూడు వందల మంది మహిళలతో బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయవరం మాజీ సొసైటీ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి గ్రామంపాడిపంటలతో చల్లగా ఉండాలని దుర్గమ్మ వారికి బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా అమ్మవారికి ఘనంగా బోనాలు కార్యక్రమాన్ని ఏర్పాటు



చేస్తామని తెలిపారు. ఆయన వెంట సిరిపిరెడ్డి రాము, ఆలయ కమిటీ సభ్యులు కొండాడ నాగు, సిరిపిరెడ్డి వెంకటరమణ,సిరిపిరెడ్డి సుబ్రమణ్యం, మారిశెట్టి తాతాజీ, మొగిలి అంజిబాబు, కట్ట శివశంకర్, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రిజి, గాంధీజీలకు నివాళి. నాగేశ్వరరావు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య సమర యోధుడు భారతదేశ జాతిపిత మహాత్మాగాంధీ 153వ జయంతి, మరియు భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ముఖ్య పాత్రధారి భారతదేశ రెండవ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 118వ జయంతి సందర్భంగా వీరి ఇరువురికి ద్రాక్షారామ లో నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం యాట్ల మాట్లాడుతూ వీరి ఇరువురు ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యులు. సత్యము,అహింస మార్గము ద్వారానే స్వాతంత్ర్యం సాధించవచ్చని తెలిపిన మహనీయులు అని తెలిపారు.వీరి ఇరువురు ఒకే రోజున జన్మించడం మన అందరి అదృష్టం అని తెలిపారు.ఇటువంటి మహనీయులు మన దేశంలో పుట్టడం మన దేశానికే గర్వకారణం అని తెలిపారు. ఇటువంటి మహనీయులను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.జోహార్, జోహార్ అంటూ నినాదం చేశారు.అనంతరం మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహమద్అలీఖాన్, షేక్ మున్నా, కొండేటి సత్యనారాయణ,కేశనకుర్తి భద్రరావు, పిల్లి సత్తిబాబు, చీకట్ల భీమన్న,ఎండమూరి సత్తిబాబు, గంపల వెంకట సోమరాజు, మేడి సెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రారంభం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభం అయిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆది వారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబందించిన షెడ్యూల్ విడుదల అయిందని ఆయన చెప్పారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫారం-18 సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటరుగా అక్టోబర్ ఒకటవ తేదీ నుండి నవంబరు 7వ తేదీ వరకు నమోదు కావచ్చని ఆయన పేర్కొన్నారు. గతంలో ఉన్న పట్టభద్రుల ఓటరు జాబితా పూర్తిగా రద్దు చేయడం జరిగిందని, ప్రతి పట్టభద్రుడు కొత్తగా ఓటరుగా నమోదు కావాలని ఆయన స్పష్టం చేశారు. ఆన్ లైన్ లో ceoandhra.nic.in వెబ్ సైట్ లో ను ఓటరుగా నమోదు కావచ్చని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ రిటర్నిoగ్ అధికారిగా ఉంటారని, విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి ఈ.ఆర్.ఓగా వ్యవహరించనున్నట్లు చెప్పారు.

# ఎస్‌బీఐలో 1673 ప్రొబేషనరీ ఆఫీసర్ పోస్టులు

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రొబేషనరీ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేస్తున్నది. అర్హులైనవారు ఈ నెల 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోచ్చు. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1673 పీవో పోస్టులను భర్తీ చేస్తున్నది. ఇందులో 1600 రెగ్యులర్ పోస్టులు కాగా, 73 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి. రాతపరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నవారు కూడా ఈ పోస్టులకు అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం ఖాళీలు: 1673

ఇందులో జనరల్ 648, ఓబీసీ 464, ఈడబ్ల్యూఎస్ 160, ఎస్సీ 270, ఎస్టీ 131 చొప్పున ఖాళీలు ఉన్నాయి.

అర్హత: డిగ్రీ పూర్తిచేసి 21 నుంచి 30 ఏండ్ల మధ్య వయస్సు కలిగినవారై ఉండాలి. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేస్తుకోవడానికి అర్హులే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపులు ఉంటాయి.

ఎంపిక ప్రక్రియ: రాతపరీక్ష. మొదట ప్రిలిమ్స్ ఉంటుంది. అందులో అర్హత సాధించినవారు మెయిన్స్ పరీక్ష రాయవచ్చు. తర్వాత సైకోమెట్రిక్ పరీక్ష ఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో

దరఖాస్తులకు చివరితేదీ: అక్టోబర్ 12

ప్రిలిమ్స్: 2022, డిసెంబర్ 17, 18, 19, 20 తేదీల్లో

మెయిన్స్: 2023, జనవరి లేదా ఫిబ్రవరిలో

వెబ్‌సైట్: www.sbi.co.in

# భారత అమ్ములపొదిలో మరో శక్తివంతమైన అస్త్రం



**న్యూఢిల్లీ:** భారత అమ్ముల పొదిలో మరో శక్తివంతమైన అస్త్రం చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో తొలిసారిగా తయారు చేసిన లైట్ కంబాట్ హెలికాప్టర్స్‌ను సోమవారం భారత వైమానిక దళంలోకి ప్రవేశపెట్టారు. రాజస్థాన్ జోధ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో జరిగిన కార్యక్రమంలో హెలికాప్టర్లను వాయుసేనలోకి ప్రవేశపెట్టారు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. దేశీయంగా అభివృద్ధి చేసిన లైట్ కంబాట్ హెలికాప్టర్లు దేశ రక్షణ సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. ఎల్‌సీహెచ్ ఇండక్షన్‌కు నవరాత్రుల కంటే మెరుగైన సమయం, యోధుల భూమి రాజస్థాన్‌లో మరొకటి ఉండదన్నారు.15 హెలికాప్టర్లను భారత ప్రభుత్వం కొనుగోలు చేయగా.. పది ఐఏఎఫ్‌కు, మరో ఐదు భారత సైన్యం కోసం కేటాయించనున్నారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వీటిని తయారు చేసింది. రెండు ఇంజిన్లతో 5.8 టన్నుల బరువున్న ఈ తేలికపాటి ఈ హెలికాప్టర్లను ప్రధానంగా పర్వత ప్రాంతాల్లో మోహరించడానికి రూపొందించారు. శత్రు రాడార్లను బోల్తాకొట్టించే స్టెల్త్ సామర్థ్యం వీటికి ఉన్నది.

నేలను బలంగా తాకినప్పటికీ తట్టుకోగలిగేలా దృఢమైన ల్యాండింగ్ గేరును వీటికి అమర్చారు. 5వేల మీటర్ల ఎత్తులోనూ ఈ హెలికాప్టర్ టేకాఫ్ అవుతుంది. కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కళాకారుల సంక్షేమం,అభివృద్ధికి కృషి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** కళలను పరిరక్షించడంతో పాటు కళాకారుల సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర క్రియేటివిటీ, కల్చర్ కమీషన్ చైర్ పర్సన్ వంగపండు ఉష అన్నారు. అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన పట్టణంలోని సిఎస్ఎన్ వేదికలో జరిగిన ఉన్నతాధికారులు, కవులు, కళాకారుల సత్కార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాకారులను, కళలను గుర్తించి, గౌరవించి పోషించుటవలన కళలు అజరామరంగా నిలుస్తాయని అన్నారు. జిల్లా లోని కళారూపాలను, కళాకారులను సంఘటితపరచి ఒకే వేదిక వద్దకు తీసుకువచ్చే ప్రయత్నం అభినందనీయ మన్నారు. ప్రభుత్వం పేద కళాకారులను గుర్తించి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు లను అందజేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించి ప్రత్యేక గుర్తింపు కల్పించేందుకు అంకిత భావంతో కృషి చేస్తుందని అన్నారు. తన తండ్రి వాగ్గేయకారుడు వంగపండు ఆటపాట మాట రూపంలో జనాలను చైతన్యం చేసి సమాజ జాగృతి పాటుపడ్డారని కొనియాడారు. కళల పట్ల ఉన్న మక్కువ, ఆశయాలతో ముందుకు వెళ్దామని అన్నారు. కళాకారుడికి కళలు అన్నవి దేవుడు ప్రసాదించిన గొప్ప వరం అని పేర్కొన్నారు. అనంతరం ' ఏం పిల్లడో వెల్దాం వస్తవ' అనే జానపద గీతాన్ని ఆలపించి ఆహుతులను ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని నింపారు.జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో సాంకేతికంగా అభివృద్ధి చెందినా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సమాజం సవ్య దిశలో పయనించేందుకు సాంస్కృతిక, సాంప్రదాయ కళలు మూలాధారము అని అన్నారు. కళాకారుల చైతన్యం ద్వారానే సామాజిక రుగ్మతలు రూపుమాపి వినోదం, విజ్ఞానం , శాంతియుత వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని తెలిపారు.ఎడవల్లి హరే రామ్ - మ్యాజిక్ షో, వడ్డేపల్లి శివ శేఖర్ - మిమిక్రీ ప్రదర్శన, బొంతల కోటి శంకర్రావు ఆధ్వర్యంలో చిన్న పిల్లలచే భామాకలాపం, బాలకృష్ణాపురం వారిచే చెక్కభజన, కోలాటం, లక్కిరెడ్డి సన్యాసమ్మ - జముకుల పాట, గాంధీజీ ఏకపాత్రాభినయం, తదితర సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మండలాధ్యక్షురాలు గౌరీశ్వరి , సర్పంచ్ డి. రజిని, పంచాయతీరాజ్ ఈ ఈ ఎమ్.వి.జి. కృష్ణాజీ, ద్వారపు రెడ్డి ధనుంజయరావు, అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు, జన విజ్ఞాన సంఘ నాయకులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ నుంచి చైనాకు వెళ్తున్న విమానానికి బాంబు బెదిరింపు

## అప్రమత్తమైన భారత వైమానిక దళం

**న్యూఢిల్లీ:** ఇరాన్ నుంచి చైనాకు వెళ్తున్న విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. సోమవారం ఉదయం విమానం భారత భూభాగంలో ఉండగా.. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు వచ్చింది. దీంతో వెంటనే విమానాన్ని న్యూఢిల్లీలో ల్యాండ్ చేసేందుకు అనుమతి కోరగా.. జైపూర్‌లో విమానాశ్రయంలో ల్యాండింగ్ చేయాలని ఢిల్లీ ఏటీసీ సూచించింది. ఆ తర్వాత సమాచారం అందుకున్న భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఆ విమానాన్ని అనుసరించాయి. ఏటీసీ ఢిల్లీలో అనుమతించకపోవడంతో పైలట్ విమానాన్ని చైనా గగనతలం దిశగా మళ్లించారు. ప్రస్తుతం భద్రతా సంస్థలు విమానాన్ని పర్యవేక్షిస్తున్నాయి.సదరు విమానం ఇరాన్‌లోని టెహ్రాన్ నుంచి చైనాలోని గ్వాంగ్‌జౌకు వెళ్తున్నట్లు ఢిల్లీ ఏటీసీ వర్గాలు



తెలిపాయి. బాంబు బెదిరింపు గురించి సమాచారం అందుకున్న విమానయాన సంస్థ ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేయాలని సూచించింది. ఆ తర్వాత ఢిల్లీ ఏటీసీని సంప్రదించగా.. ఏటీసీ జైపూర్‌కు వెళ్లాలని సూచించింది. అనంతరం పైలట్ భారత గగనతలం నుంచి విమానాన్ని మళ్లించాడు. విమానంలో బాంబు ఉన్నట్లు సమాచారం అందిన వెంటనే భారత భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. భారత వైమానిక దళం అప్రమత్తమై.. రెండు విమానాలను ఇరాన్ విమానం వెనుక పంపారు. అయితే, ఇప్పటి వరకు విమానంలో బాంబు ఉన్నట్లు నిర్ధారణ కాలేదని తెలుస్తున్నది.

# సూర్యప్రభ వాహనంపై శ్రీవారు, సూర్యసంక్రమణం, గోవిందా గోవింద !

**తిరుమల/ తిరుపతి:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన సోమవారం సూర్యప్రభ వాహనంలో శ్రీ మలయప్పస్వామివారు దర్శనమిచ్చారు. సూర్యప్రభవాహనంపై స్వామివారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు క్యూ కట్టారు. సూర్యప్రభ వాహనంలో నాలుగు మాడ వీధుల్లో విహరించిన శ్రీవారికి అడుగడుగునా భక్తలు కర్పూరహారతలుపట్టారు. తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు తిలకించడానికి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది భక్తులు తిరుమలకు వచ్చి వెలుతున్నారు. కేంద్ర మంత్రులు సైతం తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు.

తిరుమలలో ఆధ్యాత్మికానందం సోమవారం సూర్యప్రభ వాహనంలో శ్రీ మలయప్పస్వామివారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళాబృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. వివిధ ప్రాంతాలకు చెందిన 15 కళాబృందాలు ప్రదర్శనలిచ్చాయి.

సూర్యసంక్రమణం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన శ్రీ గరుడాద్రివాసా భజన మండలి కళాకారులు ప్రదర్శించిన సూర్యకుటుంబం అంశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ రాశుల్లో సూర్యసంక్రమణం విషయాలను తెలియజేశారు. ఇందులో సప్త అశ్వాలు, ద్వాదశాదిత్యులు, సూర్యుని తల్లి అదితి, తండ్రి కశ్యపుడు, అత్త ప్రహ్లాది, మామ విశ్వకర్మ, సూర్యుని భార్య సంజ్ఞాదేవి, సంతానం మనువు, యముడు, అశ్వనీదేవతలు, యమున, సూర్యుని శిష్యులు మనువు, యాజ్ఞవల్క్యుడు, హనుమంతుడు, ఆయా తెలుగు నెలల్లో సూర్యుడు సంక్రమించే విధానాలు తదితర వివరాలు ఉన్నాయి.

ఇతర రాష్ట్రాల కళాకారులు కర్ణాటక కళాకారులు



రామాయణం ఘట్టంలోని వేషధారణలతో అలరించారు. వీరిలో సీతారామలక్ష్మణులు, హనుమంతుడు, రావణాసురుడు తదితర వేషాలతో కళాకారులు అభినయించారు. వీరితోపాటు పాండిచ్చేరి కళాకారులు కాళియాట్టం, మహారాష్ట్ర కళాకారులు లెజిమ్ డ్రమ్స్, కడప కళాకారులు బళ్లారి డ్రమ్స్, వివిధ పౌరాణిక అంశాలతో రూపకాలు, కోలాటాలు ప్రదర్శించారు.

హిందూ ధర్మప్రచార పరిషత్ వాహన సేవల్లో హిందూ ధర్మప్రచార పరిషత్ నుండి 52, దాస సాహిత్య ప్రాజెక్టు నుండి 25, అన్నమాచార్య ప్రాజెక్టు నుండి 14 కలిపి మొత్తం 91 కళాబృందాల్లో 1906 మంది కళాకారులు పాల్గొన్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ నుండి 63 బృందాల్లో కళాకారులు పాల్గొన్నారని, వీరు గరగల భజన, చెక్క భజన, పిల్లన గ్రోవి భజన, తప్పెట గుళ్లు, లంబాడీ నృత్యం, కోలాటం, కీలుగుర్రాలు, బళ్లారి డప్పులు, వేషధారణ కళారూపాలను ప్రదర్శించారని తెలియజేశారు.

తెలంగాణ చెక్కభజన, కోలాటం తెలంగాణ నుండి రెండు బృందాలు చెక్క భజన, కోలాటం ప్రదర్శించారని చెప్పారు. కర్ణాటక నుండి ఐదు బృందాలు విచ్చేసి మహిళా తమటే, డొల్లు కునిత, పూజ కునిత, సోమన కునిత, కంసాల



నవరాత్రి తొమ్మిదవ రోజు: సిద్ధిధాత్రి దేవి మంత్రం దుర్గాదేవికి తొమ్మిదవ రూపం సిద్ధిధాత్రి. విశ్వం సృష్టించబడటానికి ముందు, శివుడు శక్తిని పొందడానికి మరియు విశ్వాన్ని సృష్టించడానికి పరాశక్తిని పూజించాడని నమ్ముతారు. ఈ దేవిని శివుని మిగిలిన సగం అని కూడా అంటారు. ధ్యాన మంత్రం: సిద్ధగధర్వ యక్షాద్యైరసురైరామరైరపి ? సేవామాన సదా భూయాత్ సిద్ధిదా సిద్ధిదాయిని. ఈ మంత్రాన్ని పఠించడం వల్ల మీ జీవితంలో శ్రేయస్సు మరియు కీర్తి లభిస్తుంది.

# శుభోదయం

పరమాచార్య స్వామివారు ఆంధ్రదేశంలో మకాం చేస్తున్నప్పుడు కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజ చెయ్యాలని తలచి పూజకు కావాల్సినవన్నీ సిద్ధం చేశారు.లి లిశ్రీకార్యం వ్యక్తులు, కామాక్షి అమ్మవారిని చక్కగా అలంకరించారు.

మహాస్వామి వారు ఇక పూజ మొదలుపెట్టబోతూ, కామాక్షి అమ్మవారికి కట్టిన చీర మోకాలు వద్ద కొద్దిగా చినిగి ఉండడం గమనించారు. అమ్మవారికి కట్టిన చీర మార్చకుండా అలాగే పూజ కొనసాగించాలని నిశ్చయించుకున్నారు స్వామివారు.

పూజ చాలా అద్భుతంగా జరుగుతోంది. ఆ పూజను తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చారు.

హఠాత్తుగా, చాలా చోట్ల చినిగి ఉన్న వస్త్రం ధరించిన ఒక భిక్షకురాలు పరిగెత్తుకుంటూ వచ్చి ఒక చీర, తినడానికి కాస్త ఆహారం కావాలని అడిగింది. ఆమె పరమాచార్య స్వామివారిని సమీపించకుండా అక్కడున్న వారందరూ అడ్డుపడుతున్నారు.

కాని మహాస్వామివారు ఆమెని అడ్డగించవద్దని తన వద్దకు రానీయమని ఆదేశించారు.

కరుణాసాగరుడు స్వామివారు ఆమెకేం కావాలని అడిగారు. తన దగ్గర ఈ చినిగిపోయిన చీర మాత్రమే ఉన్నదని, కావున ఒక మంచి చీరను ఇప్పించమని వేడుకుంది. ఒక మంచి చీర, పళ్ళు, ప్రసాదం ఒక పళ్ళెంలో తీసుకొనిరమ్మని పరమాచార్య స్వామివారు శ్రీకార్యాన్ని ఆదేశించారు. స్వామివారి ఆదేశానుసారం వారు అలాగే తీసుకునివచ్చి ఆమెకు అందించారు.

స్వామివారు నవ్వుతూ ఆమెని బావుండమని ఆశీర్వదించారు.

ఆమె ఆ పళ్ళాన్ని తీసుకుని రోడ్డువైపుకు వెళ్ళింది. ఇలాంటి వారు ఆ చీరను డబ్బుకోసం అమ్ముకుంటారని తలచి శ్రీకార్యం వ్యక్తి ఒకరు ఆమెను అనుగమించి వెళ్ళారు. ఆమెకు, మహాస్వామి వారికి తెలియకుండా అతను ఆమెని వెంబడిస్తున్నాడు.

ఆమె రోడ్డును దాటి ఒక దేవాలయంలోకి ప్రవేశిస్తుండగా, ఎవరో ఇతణ్ణి గట్టిగా చరచడంతో మూర్ఛవచ్చి నేలపై పడిపోయాడు. ఆమె ఆలయం లోపలికి వెళ్లి అదృశ్యమైపోయింది.

దారిన వేళ్తున్న వారి సహాయంతో పూజామండపానికి తిరిగొచ్చాడు.

ఈ సంఘటనను మహాస్వామివారికి చెప్పడానికి అతను చాలా భయపడ్డాడు.లి లివెవరూ ఏమీ చెప్పకుండానే మహాస్వామివారికి అంతా తెలుసు. అతణ్ణి నిలదీయడంతో తను కళ్ళు తిరిగి పడిపోయేదాకా జరిగిన విషయం మొత్తం చెప్పాడు. తను చేసిన పనికి క్షమించవలసిందిగా వేడుకున్నాడు.

అమ్మవారికి చిరిగిపోయిన చీర కట్టారని, అందుకే అమ్మవారు చిన్న లీల చేయదలచి ఇలా చేసిందని తెలిపారు. నిజమైన భక్తుణ్ణి కరుణించడానికి అమ్మవారు ఎంత కిందకైనా దిగి రాగలదు. అలాగే పరమాచార్య స్వామివారు కూడా, ఎందుకంటే అమ్మవారే పరమాచార్య స్వామి కాబట్టి.

# అతి వైభవంగా శ్రీ నూకంబిక అమ్మవారికి అభిషేకాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీనుకాంబిక అమ్మవారి ఆలయంలో ఆదివారం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారు సరస్వతి దేవిగా దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా నూకాంబికా అమ్మవారి కి పసుపు కుంకుమ పాలు పెరుగు వివిధ పళ్ళ రసాలతో అభిషేకాలు నిర్వహించారు. కార్య కార్య నిర్వహణ అధికారి బుద్ధ లక్ష్మీ నగేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత దాడి జయవీర్ నేతృత్వంలో అత్యంత ఘనంగా ఈ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని ప్రజలుఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి అభిషేకాలు చేసే భాగ్యాన్ని నోచుకున్నారు. అమ్మవారికి మహా నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్ధలతో కొలిచి పూజల సమర్పించారు.

## ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని పోస్టు కార్డు ఉద్యమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి స్వర్గీయ ఎన్టీఆర్ పేరు కొనసాగించాలనే నినాదంతో 10వేల మందితో పోస్టు కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తామని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఎన్టీఆర్ ది పేరు తొలగిస్తే చేరిగిపోయే చరిత్ర కాదని అన్నారు. నియోజకవర్గంలో గ్రామ గ్రామన్న పోస్టు కార్డు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ రోజు అనకాపల్లి పట్టణం,గవరపాలెంలోని నిదానం దొడ్డి పోస్టు ఆఫీస్ నందు పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు.ఇలాగైతే రాష్ట్రానికి కూడా తన తండ్రి పేరు పెట్టేస్తాడాని ఆరోపించారు.వైస్ రాజశేఖర్ రెడ్డి క్రికెట్ ఆటగాడు కాదని అలాంటప్పుడు విశాఖపట్నం లోని క్రికెట్ స్టేడియానికి ఆయన పేరు ఎలా పెట్టారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డికి సంస్కారం లేని వ్యక్తి అని, ఇది రాష్ట్రంలోని ప్రజలందరూ గమనించారని అన్నారు.జగన్ రెడ్డి ఓటమికి ఇదే నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి,మళ్ళ సురేంద్ర, బొడ్డెడ జోగి నాయుడు,కొణతాల శ్రీనివాసరావు,పాలారపు త్రినాధ్, సబ్బవరపు గణేష్,సురె సతీష్,ఆకుల నానాజీ, చదరం శివ అప్పారావు, రాజమండ్రి నారాయణ రావు, షేక్ ఖాదర్, కొణతాల ఉమా మహేశ్వరరావు,మళ్ళ రాం బుజ్జి, మళ్ళ అచ్చియ్య,భాను చంద్ర అఖిల్,నరసింగ రావు,ముప్పిడి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయంలో శరన్నవరాత్రులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం కనకదుర్గమ్మ ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఇక్కడ మల్ల జగన్నాథం కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న ఉభయ రాష్ట్రాల తెలుగు నాటకోత్సవాలు లో హైదరాబాద్ విశ్వశాంతి కల్చర్ల అసోసియేషన్ సమర్పించిన సాక్షి నాటిక, అలాగే సిరిమువ్వ కల్చరల్స్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన థింక్ నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాక్షి నాటికను బి.య్యం .రెడ్డి రచనా దర్శకత్వం వహించగా, థింక్ నాటికకు రచనా దర్శకత్వం శ్రీ మంజునాథ వహించారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ దసరా ఉత్సవాలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** శంబర పోలమాంబ దసరా ఉత్సవాలు ను ఘనంగా నిర్వహించమని దేవాదాయ శాఖ కార్య నిర్వహణధికారినగేష్ అన్నారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి యున్న శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు ఉదయం రుద్రాభి షేకం అత్యంత వైభవంగా జరిగినది. వివిధ రకాల సరదాగా పంచామృతాలతో శివలింగాలకు రుద్రాభిషేకం జరిగినది. వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అభిషేకం జరిపించుకుంటిరి. తదుపరి విశేష హెూమములు జరిగినవి. సాయంత్రం 6 గంటలకు అమ్మవారు సన్నిధిలో సహస్ర దీపాలంకరణ సేవ ఘనంగా నిర్వహించారి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ పూడి దాలి నాయుడు, ధర్మకర్తలు శ్రీమతి తీళ్ల పద్మ, రాములమ్మ, పుద్రు చిన్నా రావు, హైమవతి , భారీగా మహిళలు, భక్తులు పాల్గొన్నారు .

## పరవాడ లో భారీ అన్నసమారాధన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ యంగ్ మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి నవరాత్రుల మహెూత్సవంలో భాగంగా సోమవారం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కా రామునాయుడు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ప్రారంభించారు. సుమారు రెండు వేల మంది పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్లా కనకారావు, ఉపసర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, యంగ్ మెన్స్ అసోసియేషన్ సభ్యులు పోతల అప్పలనాయుడు గండి ఈశ్వరరావు, రొంగలి అప్పలనాయుడు, చుక్క రవి కుమార్, ద్వారపూడి శ్రీనివాసరావు, రెడ్డి నారాయణ రావు, గండి అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు

# కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంసతకంపట్టు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా మహెూత్సవ ఉత్సవాలు సందర్భంగా ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ శాసన మండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులకు ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదం అందించారు. అనంతరం ఆలయం వ్యవస్థాపనక అధ్యక్షులు పివి రమణ ఆలయ నిర్వహకులు కాంద్రేగుల నాయుడు కలిసి శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాలిమేర నాయుడు మారిశెట్టి శంకర్రావు బొడ్డేడ మురళి మళ్ళ గణేష్ బుద్ధ మహాలక్ష్మి నాయుడు దూలం ప్రసాద్ విల్లూరి రమణబాబు మళ్ళ శివన్నారాయణ బుద్ధ భువనేశ్వరరావు పీలా శ్యామ్ గుర్రాల వాసు ఎండకుర్తి అప్పలరాజు విల్లూరి సత్తిబాబు వానపల్లి కోటేశ్వరరావు పీలా హరి పెంటకోట శివరాం దాడి త్రినాథ్ బుద్ధ విశ్వనాథం బుద్ధ లక్ష్మీనారాయణ కాంద్రేగుల గణేష్ పెంటకోట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన చేతకాని రాష్ట్ర ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పరిపాలన చేతకాని వారికి అధికారాన్ని కట్టబడితే రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని పిచ్చోడు చేతికి రాయి అన్న చందంగా ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు తీరుతున్న ఒక్కొక్క విధంగా మాట్లాడుతున్నారని భూములు కోల్పోయిన రైతులు పాదయాత్ర చేస్తే ఒక మంత్రి నిజమైన రైతులు ఈ విధంగా చేయరని మాట్లాడ్డం చూస్తే రైతుల్లో నకిలీ రైతులు కూడా ఉంటారని మాట్లాడిన మంత్రులకు బినామీలుగా పెట్టుకున్నట్లు తెలుస్తుందని వెంకటరావు మండిపడ్డారు. అమరావతి కోసం భూములు సేకరించినప్పుడు నోరు మెదపని మంత్రులు వైసీపీ నాయకులు తల్లికి అన్నం పెట్టలేని వాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానన్న చందంగా ఉందని ఇప్పటికే మొదలుపెట్టిన అమరావతి నిర్మాణానికి 10,000 కోట్లు ఖర్చు చేసిన దాన్ని అభివృద్ధి చేయలేని వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు వికేంద్రీకరణ పేరుతో ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తున్నారని జిల్లాలు పునర్విభజన చేసి నిధులు కేటాయించుకుంటూ ఒక్క జిల్లాకి ప్రణాళికలు తయారు చేయకుండా ప్రభుత్వ యంత్రాంగానికి మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఉద్యోగులను ఖాళీగా కూర్చోబెట్టారని అలాగే మంత్రులకు స్వయం ప్రతిపత్తి లేదని ప్రతిపక్షాలపై విమర్శలకే తప్ప మరి దేనికి ఉపయోగం లేరని వెంకటరావు వ్యాఖ్యానించారు. కొత్త పరిశ్రమలు తేవడంలో గాని నిరుద్యోగ సమస్య నిర్మూలన గాని రోడ్లు నిర్మాణానికి నిధులు గాని ఇవ్వలేని ప్రభుత్వం విశాఖలో దోచుకుందామని పరిపాలన రాజధాని చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపలేకపోయారని వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గ్రహించారని రైతాంగానికి ప్రజలకు కావలసిన పోలవరం ఎడమ కాలువ తాగునీరు సాగునీరు ఉత్తరాంధ్రకు అందించే సృజన స్రవంతి ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్ల లేనివారు అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకుంటామని ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని వెంకటరావు అన్నారు.

# మద్యపానం "విముక్తి" కి నిబద్ధత అవసరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మద్యపానం నుండి 'విముక్తి' పొందేందుకు అందరూ నిబద్ధత తో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా ఆమె మద్యపానం మాన్పించేందుకు చేపట్టిన "విముక్తి" కార్యక్రమాన్ని మునగపాక లో ప్రారంభించారు. వైద్యాధికారులు సిబ్బంది మద్యపానానికి అలవాటు పడిన వ్యక్తుల కుటుంబాలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యపానానికి అలవాటు పడిన వారు దాని నుండి బయటపడేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినట్లయితే వారికి వైద్యపరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అలాంటి వారికి ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఏఎన్ఎం లేదా ఆశా కార్యకర్తను పర్యవేక్షకులుగా నియమిస్తామన్నారు. అతనికి కుటుంబ సహకారం పూర్తిగా ఉండాలన్నారు. డాక్టర్లు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి చికిత్స చేస్తారని తెలిపారు. మునగపాక పీహెచ్ సి లో ప్రతి మంగళవారం, చూచుకొండ పీహెచ్సీలో ప్రతి శుక్రవారం చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కృష్ణ కూడా చికిత్స అందిస్తారని చెప్పారు. విముక్తి కార్యక్రమం మునగపాక మండలంలో పైలెట్ ప్రోగ్రాంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మద్యానికి అలవాటుపడిన 10 మంది వ్యక్తులు వారి కుటుంబాలు చికిత్సకు ముందుకు వచ్చారు. ఇదివరలో కౌన్సిలింగ్ పొందిన వ్యక్తి తన అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబ్జి ఎంపీడీవో రవికుమార్ డాక్టర్ కృష్ణ పి.హెచ్.సి ల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడియేరి బాలకృష్ణన్ జీవితం ఆదర్శప్రాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజి పార్టీ కేరళ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన గొప్ప నాయకుడు కొడియేరి బాలకృష్ణన్ మృతికి విశాఖజిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కా? సిహెచ్ నర్సింగరావుగారు ముఖ్యఅతిథిగ పాల్గొని కా?బాలకృష్ణన్ పోటోకు పులమాల వేసి సంతాపం తెలియజేసారు.

ఈ సందర్భంగా సిహెచ్ నర్సింగారావుగారు మట్లాడుతూ చాలా చిన్న వయసులోనే విద్యార్థి ఉద్యమంలో చేరి విద్యార్థి నేతగా తనద్కెన ముద్ర వేశారు. 1973 నుంచి 79 వరకూ ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన రాష్ట్రంలో అత్యంత శక్తివంతమైన విద్యార్థి సంఘంగా తీర్చిదిద్దేందుకు అవిరళ కృషి చేశారు. ఆ తరువాత యువజన సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరించి, అనంతరం కేరళ కర్షక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కా? బాలకృష్ణన్ మొదటి నుంచి పార్టీ అప్పగించిన బాధ్యతల నిర్వహణలో విశేష సామర్థ్యాన్ని ప్రదర్శించారు. తలస్సెరిలో 1971 అల్లర్ల సమయంలో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన ముందుపీఠిన ఉన్నారు. ఆ తర్వాత మతతత్వ శక్తులు విధ్వంసక కార్యకలాపాలకు పాల్పడినప్పుడల్లా వారిపై పోరాటానికి నేతృత్వం వహించారు. మతోన్మాద దాడులను దీటుగా ఎదుర్కొంటూనే, పార్టీని బలహీనపరిచే చర్యలను తిప్పికొట్టారు.

రాష్ట్రంలోని తలస్సెరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సమర్థవంతమైన శాసన సభ్యునిగా నిరూపించుకున్నారు. 2006 నుంచి 2011 వరకూ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంలో హెూం, టూరిజం శాఖల మంత్రిగా సమర్థుడ్కెన పరిపాలకుడిగానూ గుర్తింపు తెచ్చుకున్నారు. 1975 నుంచి 1977 వరకూ ఎమర్జెన్సీ కాలంలో 18 నెలల పాటు జైలు జీవితం అనుభవించారని అన్నారు.ఆయన జీవితం భావితరాలకు ఆదర్శ ప్రాయమన్నారు.

పార్టీ జిల్లా కార్యదర్శి కా? ఎం జగ్గునాయుడు గారు మట్లాడుతూ కా? బాలకృష్ణన్ పార్టీ రాజకీయ, సైద్ధాంతిక వైఖరులను ఎంతో ప్రతిభావంతంగా వివరించేవారు. రాజకీయ, సైద్ధాంతిక అంశాల్లో ఎంతో దృఢంగా ఉన్నప్పటికీ, అందరితో సహృదయపూర్వకంగా ఉండేవారు. బాలకృష్ణన్ విశ్వాసం, రాజకీయ, నిర్మాణ సామర్థ్యాలు, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరుల పట్ల చూపే ఆప్యాయత ఆయనను ఎల్లప్పుడూ గౌరవ స్థానంలో ఉంచాయన్నారు. కా? బాలకృష్ణన్ ఆశయ సాధనకోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ(ఎం) విశాఖ జిల్లా కమిటీ ఆయన మృతికి నివాళులర్పించింది. ఆయన భార్య, కుమారులు, ఇతర కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేసింది.

ఈ కార్యక్రమములో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డా?బి.గంగారావు, ఆర్కెఎస్‌వి కుమార్, బి జగన్, ఎల్ జె నాయుడు, సీనియార్ నాయకులు జివిఎన్ చలపతి, జివి రమణగారు, ఆర్ లక్ష్మణమూర్తి, కె కుమారి మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## 13.50 లక్షల వ్యయంతో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** అంగన్వాడి భవన నిర్మాణానికి కుడుముసారి సర్పంచ్ బొండ కాంతమ్మ భూమి పూజ చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కుడుముసారి పంచాయతీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలను దృష్టిలో ఉంచుకొని 13.50 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆమె తెలిపారు. వైకాపా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పేద వాడి ఇంటికి సచివాలయ, గ్రామ వాలంటీర్ల ద్వారా ఇంటింటికి అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మారుమూల గ్రామాలలో నెలకొన్న సమస్యలను గ్రామ, వార్డు సభ్యుల నుంచి సేకరిస్తున్నామని, వాటిని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, అంగన్వాడి కార్యకర్త, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి : కార్పొరేటర్ రోహిణి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు , పెదగదిలి అపోలో ఆస్పత్రి వెనుక ఉన్న శ్మశాన వాటిక ఆవరణలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ పాల్గొని స్థానిక సంఘ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు . శ్మశాన వాటిక అభివృద్ధికి గ్రామ అధ్యక్షుడు బొట్టఅప్పలరాజు తన ఆర్థిక సాయంతో మొక్కలు నాటడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదల్ ప్రధాన కార్యదర్శి సత్తి మందా రెడ్డి, వంశీకృష్ణ యువ సేన అధ్యక్షుడు ధూళి రఘు, శ్రీకృష్ణ యువజన సేవ సంఘం సభ్యులు కంబాల సూరిబాబు ,కడుపుట్ల అప్పారావు , బట్ట రమణ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డు ఆరిలోవలో మహా అన్నదానం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు, టి ఐ సి పాయింట్ వద్ద దుర్గా దేవి నవరాత్రులను పురస్కరించుకొని సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కమిటీ ఆహ్వానం మేరకు వి. ఎమ్. ఆర్. డి. ఏ చైర్పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల, స్థానిక కార్పొరేటర్, అక్క రమాని రోహిణి రామన్ అమ్మవారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు .ఈ కార్యక్రమంలో విశాఖ మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అల్లంపల్లి రాజు బాబు ,స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో అన్నదానం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9 వవార్డు హనుమంతువాకలో దుర్గా నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు . ఆహ్వాన కమిటీ ఈ మేరకు ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడు మూరి గోవింద్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు . అనంతరం అన్నదానం కార్యక్రంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు . ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు,తమ్మినాయుడు స్థానిక ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శ్యామ్, శివ, సునీల్, ఆకాష్, సియ్యాద్రి శ్రీను, అప్పాజీ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ నిర్వహించిన విశాఖ ఉక్కు కర్మాగారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ మరియు స్వచ్ఛతా క్యాంపెయిన్ 2.0లో భాగంగా, శారీరక దృఢత్వం మరియు పరిశుభ్రత (స్వచ్ఛత) గురించి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు మరియు యువకులు ,మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన యువతలో .అవగాహన కల్పించేందుకు ఉక్కునగరంలోని సెక్టార్ -6 మరియు సెక్టార్ -7లో మూడు కిలోమీటర్ల దూరం వరకు 'ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్' నిర్వహించబడింది.

ఈరోజు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉక్కునగరం కల్నల్ సికె నాయుడు ఉక్కు స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కె.హెచ్.ప్రకాష్, సిజిఎం (మెడికల్ & హెల్త్ సర్వీసెస్) మరియు ఎఫ్.కె.లత్రా సిజిఎం (టి ఎ, లా అండ్ కాంట్రాక్ట్స్) జెండా ఊపి ప్రారంభించారు. M.S.కుమార్, GM (క్రీడలు), రామేంద్ర ప్రసాద్, DGM(TA), R. శ్రీధర్ మేనేజర్ (క్రీడలు) H.G.రామస్వామి, D.R.శ్రీనివాస్, K.కాసి విశ్వేశ్వరరావు, V.S.R.A.గోపాలం, B Ch రౌత్ క్రీడా విభాగం వారు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా రన్‌లో ఉద్యోగులు, గృహిణులు, పిల్లలు మరియు యువతతో సహా వంద మందికి పైగా చురుకుగా పాల్గొన్నారు.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని DNW (డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్) & ట్రాఫిక్ విభాగాల అధికారులు మరియు ఉద్యోగులు స్వచ్ఛతా 2.O ప్రత్యేక కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛత డ్రైవ్‌లో చురుకుగా పాల్గొని వారి వారి ఆఫీస్ ప్రాంగణంతో పాటు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు.

# ప్రేక్షకులను ఆలోచింపజేసిన థింక్ నాటిక





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం కనకదుర్గమ్మ ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఇక్కడ మల్ల జగన్నాథం కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న ఉభయ రాష్ట్రాల తెలుగు నాటకోత్సవాలు లో హైదరాబాద్ విశ్వశాంతి కల్చర్ల అసోసియేషన్ సమర్పించిన సాక్షి నాటిక, అలాగే సిరిమువ్వ కల్చరల్స్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన థింక్ నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాక్షి నాటికను బి.య్యం .రెడ్డి రచనా దర్శకత్వం వహించగా, థింక్ నాటికకు రచనా దర్శకత్వం శ్రీ మంజునాథ వహించారు. సాక్షి నాటిక ఆద్యంతం కోర్టు నేపథ్యంలో కొనసాగి న్యాయవాదుల వాదోపవాదాలు ఉత్కంఠ హరితంగా సాగి ప్రేక్షకులను అలరించింది. ఇది ఇలా ఉండగా థింక్ నాటిక తల్లిదండ్రులు గారాబం వల్ల పిల్లలు ఎలా పెడ త్రోవపెడుతున్నారు అనే ఇతివృత్తంతో సందేశాత్మకంగా సాగింది. రెండు నాటికలలో కళాకారులు పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రేక్షకులు నాటికలను వీక్షించి నాటక రంగం పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. కనకదుర్గమాలయ చైర్మన్ కర్రీ సన్యాసినాయుడు, కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో బీజేపీ ప్రజా పోరు యాత్ర విజయవంతం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ,అరకు, రంపచోడవరం, అసెంబ్లీలో బీజేపీ ప్రజా పోరు విజయవంతం అయ్యిందని అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజా పోరు యాత్ర ఇంచార్జ్ సల్లా రామకృష్ణ తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు , ఈ కార్యక్రమం లో ప్రజా పోరు యాత్ర అరకు పాడేరు, రంపచోడవరం అసెంబ్లీలో వీధి సమావేశంల్లో ప్రజల సమస్యలు తెలిసాయన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు అభివృద్ధి నిరోధక వైసీపీ పాలనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీజేపీ ప్రజా పోరు యాత్ర అరకు నియోజకవర్గం లో విజయవంతం గా 14 రోజుల పాటు నిర్వహించడం జరిగింది అన్నారు,ముంచంగి పుట్టు లో మొదలు కొనీ నిన్న అరకు మండలం లో ముగింపు చెయ్యడం జరిగింది అని పేర్కొన్నారు, ఈ సందర్భంగా నియోజకవర్గం లోని ఆరు మండలాల్లోని 52 గిరిజన గ్రామాల్లో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగింది, ఎ గ్రామానికి వెళ్లిన సమస్యలు స్వాగతం పలుకుతూందని ఆవేదన వ్యక్తం చేశారు, త్రాగ టానికి గుక్కెడు మంచి నీరు కూడ లేని గ్రామాలు అనేకం దర్శనం ఇచ్చిందని, వాళ్లంతా మత్స్య గెడ్డ, ఊట గెడ్డ ల నీరు త్రాగి తీవ్ర అనారోగ్యలకు గురవుతున్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రతి గిరిజన గ్రామానికి, ప్రతి ఇంటికి రక్షిత త్రాగు నీరు అందించాలని జల్ జీవన్ మిషన్ పథకం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అమలు చెయ్యటం లో వెనక పడుతుంది అన్నారు, గ్రామాల్లో సి.సి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థలు లేక మురుగు నీరు గ్రామాల మధ్య పర్యటిస్తుంది అని, చాలా మంది అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పెన్షన్ లు ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చెయ్యటం నీతి మాలిన చర్య అన్నారు,ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఇచ్చిన గృహాలకు సైతం రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు మంజూరు చెయ్యకపోవడం వలన లబ్ధిదారులు చిన్న పాకాల్లో నివసిస్తున్నారని అన్నారు, పెద బయలు మండలం బల్లపు రాయి గ్రామం లో స్కూల్ బిల్డింగ్ పూర్తి కాక పోవటం తో మొండి గోడల మధ్య జోరు వాన లో గిరిజన బాలలు విద్య అభ్యసించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురు కొంటున్నారని అన్నారు,సాక్షాత్తు అరకు వైసీపీ ఏం. ఎల్. ఏ గ్రామం లోనే అనేక సమస్య లు రాజ్యమేళుతున్నాయని గ్రామస్తూలు బీజేపీ నేతల దృష్టికి తీసుకు వచ్చారాని తెలిపారు, వైసీపీ ప్రభుత్వ పాలన లో గిరిజన గ్రామాల అభివృద్ధి కుంటుపడింది అన్నారు, ఈ ప్రజా పోరు యాత్ర సందర్భంగా టీడీపీ, వైసీపీ, బి ఎస్ పి, పార్టీల నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో బీజేపీ పార్టీ లోకి చేరారని, వైసీపీ, టీడీపీ వ్యతిరేక పవనాలు గిరి గ్రామాల్లో విస్తున్నట్లు పేర్కొన్నారు, వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యం గా నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులు పనిచేస్తున్నారని, ఈ ప్రజా పోరు యాత్ర విజయవంతానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ధన్యవాదములు తెలిపారు,ఈ కార్యక్రమం అరకు అసెంబ్లీ ఇంచార్జి పాంగి మత్యకొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజిలు దసరా సెలవుల్లో తెరిస్తే ఉపేక్షించేది లేదు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల ఉత్తర్వులననుసరించి ఈ నెల 2 నుండి 9 వరకు ఎఎస్సార్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న వివిధ యాజమాన్యాల జూనియర్ కాలేజీలు దసరా సెలవులు యథావిధిగా పాటించాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్)సభ్యులు డాక్టర్ గొండు సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆర్ఐఒలకు ఈ సెలవుల అమలుపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

ఏ ఒక్క కళాశాలకు ప్రభుత్వం నుండి ప్రత్యేక మినహాయింపులు ఏమీ లేవని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు కమిషన్ దృష్టికి వస్తే ఉపేక్షించకుండా కళాశాలల అనుమతులు రద్దు చేసేలా సిఫారసులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆధారాలతో సమాచారం అందితే ఆయా జిల్లాల ఇంటర్మీడియట్ ఆర్ఐఓల దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే ఇటువంటి కళాశాలలపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రత్యేక దృష్టితో గమనిస్తుందని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడానికి, ఆయా జిల్లాల అధికార యంత్రాంగాలకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నామని, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఫిర్యాదులను నేరుగా apscpcr2018@gmail.com కి పంపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని సీతారాం స్పష్టం చేశారు.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

**ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718**

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

**24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.**

**వివరములకు సంప్రదించండి.**

**9393949345, 8247526179**





VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.